

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు..

## విజయ్‌పాల్ అరెస్టు

- సుదీర్ఘ విచారణ తర్వాత అరెస్టు చేసిన పోలీసులు

వివరాలు 13లో..




## ప్రజాస్వామ్యానికి

# రాజ్యాంగమే రక్ష



- కాలరాయాలని చూస్తే ఓటుతో గుణపాఠం తప్పదు
- అంబేద్కర్ ఆశయాలతో సమానత్వం సాధిద్దాం
- వందేళ్ల వేడుకనాటికి తెలుగువారిదే అగ్రపథం
- ఎన్డీయేతో ప్రజాస్వామ్యానికి పునరుజ్జీవం
- రాజ్యాంగ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో

## డీప్ టెక్‌తోనే

# భవిష్యత్



- అమరావతిలో డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవనం
- 2029నాటికి 5 లక్షల ఐటీ వర్క్ స్టేషన్లు
- యువతలో నైపుణ్యం పెంచే కార్యక్రమాలు
- స్టార్టప్‌లకు రూ.25 లక్షల వరకూ సీడ్ ఫండింగ్
- ఆర్టీఐహెచ్‌కు అనుసంధానంగా జోనల్ హబ్‌లు
- ప్రతి నెలా నూతన ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- డెవలపర్లకు కేటగిరీల వారీగా రాయితీలు
- నూతన ఐటీ పాలసీలో ప్రతిపాదనలపై సీఎం సమీక్ష

4లో

## స్మార్ట్ వర్క్ చేయండి

రాజ్యాంగ దినోత్సవాన సిబ్బందికి చంద్రబాబు ఉద్బోధ

2లో

## రూ.10 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యం

నూతన టెక్స్‌టైల్ పాలసీ ముసాయిదాపై సీఎం సమీక్ష

4లో

ప్రజాదర్బార్ సమస్యల పరిష్కారానికి..

## మంత్రి నారా లోకేష్ ప్రాధాన్యత




- సంబంధిత శాఖలతో ఎప్పటికప్పుడు సమన్వయం
- త్వరితగతిన పరిష్కారానికి సిబ్బందికి ఆదేశాలు
- మంత్రి చొరవతో వినతులకు శీఘ్రగతిన మోక్షం
- 47వ రోజు మంత్రి లోకేష్ ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరణ

7లో



ఢిల్లీలో ఉప ముఖ్యమంత్రి

## పవన్ బిజీబిజీ

పలువురు కేంద్ర మంత్రులతో భేటీలు

వివరాలు లోపలి పేజీల్లో

కళ్లాల్లో ఉన్న ధాన్యం మొత్తం

## కొనుగోలు చేయాలి

- అధికారులకు మంత్రి నాదెండ్ల ఆదేశం

మిగతా 9 లో..



మన ప్రజాస్వామ్య బలం..

## రాజ్యాంగమే

- గత ఐదేళ్లలో దారుణంగా రాజ్యాంగ ఉల్లంఘనలు
- వాక్‌స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛపై యువగళం పాదయాత్రలో గళమెత్తాను
- వచ్చే విద్యాసంవత్సరం నుండి పిల్లలకు బాలల రాజ్యాంగం పుస్తకాలు
- స్ఫూర్తి ప్రదాతల చరిత్రను కూడా పొందుపరుస్తాం
- రాజ్యాంగంపై ప్రజల్లో చైతన్యం తేవాలి
- 75వ రాజ్యాంగ దినోత్సవంలో మంత్రి లోకేష్

మిగతా 6 లో..

## భారీవర్షాలపై అప్రమత్తం

- ప్రాణ, ఆస్తినష్టం లేకుండా చర్యలు చేపట్టాలి
- టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లకు హోంమంత్రి అనిత ఆదేశం

9లో

సునామీని తలపిస్తోన్న సభ్యత్వ సూచి

# < 51,51,515

- పార్టీ శ్రేణుల్లో పెల్లుబుకుతున్న ఉత్సాహం
- ఫలించిన ఐటీ మంత్రి సాంకేతిక వ్యూహం
- కార్యకర్తల సంక్షేమంతోనూ ఆకట్టుకున్న లోకేష్
- టెక్నాలజీతో 'సభ్యత్వం మేడ్ ఈజీ' అంటున్న శ్రేణులు
- రికార్డుల కోసం పోటీలు పడుతున్న నేతలు
- ప్రయోగాత్మక ఫలితాలిస్తున్న శాశ్వత సభ్యత్వాలు



- సభ్యత్వ నమోదులో అగ్రప్రధాన రాజంపేట
- తరువాతి స్థానాల్లో కుప్పం, కళ్యాణదుర్గం
- నాలుగైదు స్థానాల్లో పాలకొల్లు, ఆత్మకూరు
- తెలంగాణలోనూ తెలుగుదేశం దూకుడు
- క్షేత్రస్థాయి క్యాడర్‌కు అధిష్ఠానం ఫోన్ ప్రశంసలు

5లో




# ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష

- కాలరాయాలని చూస్తే ఓటుతో గుణపాఠం తప్పదు
- అంబేద్కర్ ఆశయాలతో సమానత్వం సాధిద్దాం
- వందేళ్ల వేడుకనాటికి తెలుగువారిదే అగ్రపథం
- ఎన్డీయేతో ప్రజాస్వామ్యానికి పునరుజ్జీవం
- రాజ్యాంగ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దదని.. ఇవాళ పవిత్ర, విశిష్టమైన రోజని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజ్యాంగ వజ్రోత్సవాల సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ 'ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష మన రాజ్యాంగం ఎంతో దృఢమైంది, విస్తృతమైందని' చంద్రబాబు వ్యాఖ్యానించారు. అరాచకశక్తులు అధికారంలోకి వచ్చి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే ప్రజలు రాజ్యాంగమిచ్చిన ఓటు ఆయుధంతో బుద్ధి చెబుతారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. తమ ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పునరుజ్జీవం చేకూరిందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం ఎన్నో అసమానతలనుంచి సమానత్వం దిశగా భారతదేశం అడుగులు వేస్తోందంటే దానికి రాజ్యాంగం నిర్దేశించిన మార్గమే కారణమన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ స్ఫూర్తితో నడుచుకోవాలని ఉద్బోధించారు. భారత రాజ్యాంగ దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

### అతి గొప్ప రాజ్యాంగం మనది

కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ 1949 నవంబరు 26న భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 ఏళ్లు పూర్తైందని, ఇంతటి శుభదినం మనందరికీ ఎంతో విశిష్టమైందన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారత దేశ రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని, దీని రచనకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సారథ్యంలోని 299 మంది సభ్యులతో కూడిన రాజ్యాంగ రచనా సంఘం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు శ్రమించి ఒక గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిందని గుర్తు చేశారు. అమెరికా, బ్రిటన్, రష్యా, కెనడా, జపాన్ వంటి పలు దేశాల రాజ్యాంగాలను పరిశీలించి వాటిలో ఉత్తమమైన అంశాలను తీసుకుని ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. రాజ్యాంగ రచనలో నీలం సంజీవరెడ్డి, టంగుటూరి ప్రకాశం పంతులు, ఆచార్య ఎన్జీ రంగా, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ వంటి 11మంది తెలుగువారు కీలకపాత్ర పోషించారన్నారు. అంతేగాక దేశం గర్వించేలా పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపొందించారని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు.

### భవిష్యత్ సవాళ్లకు తగ్గట్టుగా రాజ్యాంగ రచన

భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే ఊహించి అందుకనుగుణంగా తీసుకోవాల్సిన అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ముఖ్యంగా సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ అందాలనేది రాజ్యాంగం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. అంబేద్కర్ పేర్కొన్నట్టు రాజ్యాంగం ఎంత గొప్పదైనా దానిని అమలు చేసే వ్యక్తులు చెడ్డవారైతే దానివల్ల సమాజానికి చెడే జరుగుతుందని చెప్పారు. ప్రాథమిక హక్కుల్ని సైతం గతంలో ఎలా కాలరాశారో మనం చూశామని గడిచిన ఐదేళ్ల పాలనే అందుకు నిదర్శనమని సీఎం పేర్కొన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేయడం కూడా రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందన్నారు.

### విధ్వంసం నుంచి విముక్తి

రాజ్యాంగం ఇచ్చిన అధికారాన్ని ప్రజల కోసం ఉపయోగించాలి తప్ప వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకు వినియోగించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. గత ఐదేళ్లలో వ్యవస్థలన్నీ విధ్వంసానికి గురయ్యాయని, ఆన్‌లైన్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన జీవోలను రహస్యంగా ఉంచారని, మన ప్రభుత్వం పారదర్శకంగా అన్ని జీఓలను ఆన్‌లైన్‌లో ప్రజలకు అందుబాటులో ఉంచిందని సీఎం వెల్లడించారు.

### వందేళ్ల వేడకల్లో తెలుగువారిదే మొదటిస్థానం

2047 నాటికి మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్ళు పూర్తవుతోందని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్‌లో భాగంగా ఏపీలో స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికను రూపొందించామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అనాటికి తెలుగువారు దేశంలోనూ, ప్రపంచంలోనూ మొదటిస్థానంలో ఉండాలన్నదే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. అంతేగాక తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటిస్థానంలో నిలుపుతామని చెప్పారు. 2047నాటికి ఆంధ్రప్రదేశ్‌ను సంపన్న, ఆరోగ్య, ఆనందమయ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్య ఆశయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశంలో పాల్గొన్న అందరితో రాజ్యాంగ పీఠిక పఠనం చేయించారు.

కార్యక్రమంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. అలాగే మంత్రులు ఎస్ సవిత, పి నారాయణ, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధనరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కృష్ణబాబు, అనంతరాము, ముఖ్య కార్యదర్శులు ముకేష్‌కుమార్ మీనా, శశిభూషణ్ కుమార్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు కార్యదర్శులు, శాఖాధిపతులు, సచివాలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ మనకు ప్రాతఃస్మరణీయుడు

### 'ఎక్స్' పోస్టులో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజును గుర్తు చేసుకుంటూ నిర్వహించుకునే 'రాజ్యాంగ దినోత్సవం' సందర్భంగా ప్రజలకు నా శుభాకాంక్షలు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం, ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అనడంలో సందేహం లేదు. భారతదేశంలో ఎన్నో మతాలు,




కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే. అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ మనకు ప్రాతఃస్మరణీయుడు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆ మహనీయుడికి నా ఘన నివాళి అర్పిస్తున్నాను. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పురోగమిస్తామని రాష్ట్ర ప్రజలకు హామీ ఇస్తున్నాను" అని పోస్టులో పేర్కొన్నారు.

## స్మార్ట్ వర్క్ చేయండి

- సాయంత్రం 6 తరువాత ఆఫీస్‌లో ఉండొద్దు
- ఆ టైం తరువాత నేనూ ఉండను..
- రాజ్యాంగ దినోత్సవాన సిబ్బందికి చంద్రబాబు ఉద్బోధ

అమరావతి (చైతన్య రథం): ఉద్యోగులూ హార్డ్‌వర్క్ వద్దు స్మార్ట్ వర్క్ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హితబోధ చేశారు. గతంలో ఎక్కువ గంటలు కార్యాలయంలో ఉండి పనిచేసే సంస్కృతి ఉండేదని.. ఇప్పుడు టెక్నాలజీ కారణంగా ఆ అవసరం లేదని సీఎం అన్నారు. 6 గంటల తరువాత ఎవరూ కార్యాలయాల్లో ఉండొద్దనేది ఇప్పుడు తన విధానమని సీఎం చెప్పారు. సచివాలయ ఉద్యోగులు సహా ఏ ప్రభుత్వ ఉద్యోగి ఎక్కువ గంటలు కష్టపడాల్సిన పని లేదని... స్మార్ట్‌వర్క్ ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు. తాను కూడా సచివాలయం నుంచి 6 గంటలకే ఇంటికి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నాని ముఖ్యమంత్రి వివరించారు. రాజ్యాంగ దినోత్సవ సభలో ప్రభుత్వోద్యోగులు, అధికారుల గురించి మాట్లాడుతూ చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు.

### ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి
సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

## విజనరీ లీడర్ మన చంద్రన్న




సామాజిక న్యాయం

# మైనారిటీ మిత్ర - మన చంద్రన్న

1. కర్నూలులో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు
2. ప్రత్యేక ఉర్దూ డీయస్సీ ద్వారా 1100 ఉర్దూ టీచర్ల నియామకం
3. 13 జిల్లాల్లో ఉర్దూ రెండో భాషగా అమలు
4. హజ్ యాత్రికుల కొరకు నాంపల్లి వద్ద 11 అంతస్తుల హజ్‌హౌస్ నిర్మాణం
5. దుల్హన్ పథకం ద్వారా వధువులకు రూ.50 వేల ఆర్థిక సహాయం
6. ఇమామ్, మౌజన్‌లకు ప్రతి నెలా గౌరవ వేతనం
7. రంజాన్ తోఫా అందించారు.
8. హైదరాబాద్‌లో మత సామరస్యం నెలకొల్పారు
9. వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి భూముల్ని కాపాడారు.



# డీప్ టెక్‌తోనే భవిష్యత్



- అమరావతిలో డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవనం
- 2029నాటికి 5 లక్షల ఐటీ వర్క్ స్టేషన్లు
- యువతలో నైపుణ్యం పెంచే కార్యక్రమాలు
- స్టార్టప్‌లకు రూ.25 లక్షల వరకూ సీడ్ ఫండింగ్
- ఆర్టీఐహెచ్‌కు అనుసంధానంగా జోనల్ హబ్‌లు
- ప్రతి నెలా నూతన ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- డెవలపర్లకు కేటగిరీల వారీగా రాయితీలు
- నూతన ఐటీ పాలసీలో ప్రతిపాదనలపై సీఎం సమీక్ష



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర రాజధాని అమరావతిలో డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవన నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. యువత భవిష్యత్ అంతా డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి నూతన టెక్నాలజీలపైనే ఆధారపడి ఉంటుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. నాడు హైదరాబాద్‌లో ఐటీని ప్రమోట్ చేసేందుకు హైటెక్ సిటీ నిర్మించామని, ప్రస్తుతం డీప్ టెక్నాలజీతో ఉత్పన్నమయ్యే అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవనం ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు.

## 2029 కల్లా 5 లక్షల వర్క్ స్టేషన్లు

నూతన ఐటీ పాలసీపై మంగళవారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఐటీ సంస్థలు, ఐటీ డెవలపర్లకు ఇవ్వాల్సిన ప్రోత్సాహంపైనా చర్చించారు. 2029 కల్లా రాష్ట్రంలో 5 లక్షల వర్క్ స్టేషన్లు, 2034 కల్లా 10 లక్షల వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. కో-వర్కింగ్ స్పేస్‌లు, కార్యాలయ సముదాయాల నిర్మాణానికి అవసరమైన భూములు సబ్సిడీపై లీజుకివ్వడం, సింగిల్ విండో విధానంలో మౌలిక వసతుల కల్పనకు అనుమతులు ఇవ్వడం, ఐటీ సంస్థలకు ఇండస్ట్రియల్ పవర్ టారిఫ్ కింద తీసుకురావడంవంటి అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్టార్టప్ పాలసీలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలకు రూ.25 లక్షల వరకూ సీడ్ ఫండింగ్ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. నూతన ఐటీ పాలసీపై ఐటీ, మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్ తన అభిప్రాయాలు సమావేశంలో వెల్లడించారు.

## ఐఐటీలతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) అనుసంధానం

రాష్ట్రంలో ఇన్నోవేషన్, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు అనుసంధానంగా రాష్ట్రంలో ఐదు జోనల్ ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుపై ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ, దక్షిణాంధ్ర, గోదావరి, ఉత్తరాంధ్ర.. ఇలా ఐదు ప్రాంతాల్లో జోనల్ హబ్‌లకు కేంద్రంగా అమరావతిలో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' పనిచేయాలని చెప్పారు. 5 జోనల్ హబ్‌లకు దేశంలోని 25 ఐఐటీలను అనుసంధానం చేయాలన్నారు.

## ప్రతి నెలా నూతన ఉద్యోగాల కల్పనే లక్ష్యం

నెలకు రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలన్నారు. పాలసీ ప్రకటన అనంతరం జిల్లా కలెక్టర్లు కూడా వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో రాష్ట్రంలో ఎంతమంది వర్క్ ఫ్రం హోం కింద పనిచేస్తున్నారో మదింపు చేయాలన్నారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో వర్క్ స్టేషన్ల ఏర్పాటుపై స్పష్టత వస్తుందన్నారు. వర్క్ స్టేషన్లకు వచ్చి పని చేసుకునే వారికి భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా స్కిల్ అప్‌గ్రేడ్ చేయాలన్నారు. గ్రామాల్లో నాలెడ్జ్ ఉన్న యువత మెండుగా ఉన్నారని, కానీ సరైన స్కిల్ లేకపోవడంతో రాణించలేకపోతున్నారని, ఆ మేరకు వారిలో నైపుణ్యం పెంపొందించాల్సి ఉందన్నారు.

## డెవలపర్లకు కేటగిరీల వారీగా రాయితీలు

ఐటీ సంస్థల కోసం మౌలిక వసతులు కల్పించే డెవలపర్లకు ఇచ్చే రాయితీలను ప్రభుత్వం మూడు కేటగిరీలుగా విభజించింది. కో వర్కింగ్ స్పేస్‌లు, నైబర్‌హుడ్ వర్కింగ్ స్పేస్‌లు, ఐటీ క్యాంపస్‌లకు వాటి సీట్ల సామర్థ్యం, కార్యాలయ సముదాయం విస్తీర్ణానికి అనుగుణంగా సబ్సిడీలు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. కో వర్కింగ్ స్పేస్‌కు సబ్సిడీ పొందాలంటే కనీసం 100 సీట్ల సామర్థ్యం కానీ, 10 వేల చదరపు అడుగుల కార్యాలయ సముదాయం ఉండాలి. అలాగే నైబర్‌హుడ్ వర్కింగ్ స్పేస్‌కు పది సీట్ల సామర్థ్యం కానీ, వెయ్యి చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ తప్పనిసరి. ఐటీ క్యాంపస్‌కు వచ్చేసరికి 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. రూ.30 కోట్ల టర్నోవర్ కానీ కనీసం 100మందికి ఉద్యోగాలు కల్పించే ఐటీ సంస్థలకు ప్రోత్సాహకాలు ఇచ్చేలా ప్రభుత్వం తుది ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

---

# రూ.10 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యం



- నూతన టెక్స్‌టైల్ పాలసీ ముసాయిదాపై సీఎం సమీక్ష
- మహిళలకు పెద్దఎత్తున ఉపాధి కల్పనకు అవకాశం
- డ్రాఫ్ట్‌ను కేబినెట్ ముందుకు తెచ్చేందుకు గ్రీన్‌సిగ్నల్

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో సమృద్ధిగా పెట్టుబడుల సాధించడం ద్వారా పారిశ్రామికాభివృద్ధి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీలు ప్రకటిస్తోంది. ఇప్పటికే 10కిపైగా పాలసీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో కొత్తగా టెక్స్ టైల్ పాలసీని తీసుకొచ్చేందుకు నిర్ణయించింది. దీనిలో భాగంగా నూతన టెక్స్‌టైల్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రూ.10 వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా నూతన టెక్స్‌టైల్ పాలసీ రూపకల్పన చేశారు. దీని ద్వారా 2 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చు. కొత్త పాలసీలో ప్రోత్సాహకాలిచ్చి వీవింగ్, ప్రాసెసింగ్, గార్మెంట్స్ అండ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్స్‌కు ప్రోత్సాహమివ్వాలని నిర్ణయించారు. కొత్త పాలసీలో భాగంగా కేపిటల్ సబ్సిడీ పెంచనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు మహిళలకు అదనంగా ప్రోత్సాహకాలిచ్చే అంశంపై ప్రతిపాదించారు. 2018-23 పాలసీకంటే మరింత మెరుగ్గా ఈ పాలసీ ఉండాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ రంగంలో వచ్చే పెట్టుబడుల ద్వారా గ్రామస్థాయిలో పెద్దఎత్తున మహిళలకు ఉపాధి కల్పించవచ్చని సీఎం అన్నారు. కొత్త పాలసీ ద్వారా వస్త్ర తయారీలో పెట్టుబడులకు రాష్ట్రం ఉత్తమమైన వేదిక అవుతుందని సీఎం అన్నారు. పాలసీ డ్రాఫ్ట్‌పై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, ఆమోదం తెలిపారు. రానున్న రోజుల్లో దీన్ని క్యాబినెట్ ముందుకు తీసుకురానున్నారు. టెక్స్‌టైల్ పాలసీతోపాటు లెదర్ పాలసీపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. మరింత కసరత్తు తరువాత లెదర్ పాలసీపై ముందుకెళ్లాలని సీఎం సూచించారు.







# సునామీని తలపిస్తోన్న సభ్యత్వ సూచి

# < 51,51,515



- పార్టీ శ్రేణుల్లో పెల్లుబుకుతున్న ఉత్సాహం
- ఫలించిన ఐటీ మంత్రి సాంకేతిక వ్యూహం
- కార్యకర్తల సంక్షేమంతోనూ ఆకట్టుకున్న లోకేష్
- టెక్నాలజీతో 'సభ్యత్వం మేడ్ ఈజీ' అంటున్న శ్రేణులు
- రికార్డుల కోసం పోటీలు పడుతున్న నేతలు
- ప్రయోగాత్మక ఫలితాలిస్తున్న శాశ్వత సభ్యత్వాలు
- సభ్యత్వ నమోదులో అగ్రపథాన రాజంపేట
- తరువాతి స్థానాల్లో కుప్పం, కళ్యాణదుర్గం
- నాలుగైదు స్థానాల్లో పాలకొల్లు, ఆత్మకూరు
- తెలంగాణలోనూ తెలుగుదేశం దూకుడు
- క్షేత్రస్థాయి క్యాడర్‌కు అధిష్ఠానం ఫోన్ ప్రశంసలు



**సభ్యత్వ నమోదులో అనూహ్య ఫలితాలకు కారణం.. కార్యక్రమానికి సారథ్యం వహించిన విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ సాంకేతిక వ్యూహమేనన్నది కాదనలేని వాస్తవం. సనాతన సంప్రదాయ ప్రక్రియను పక్కనపెట్టి.. సభ్యత్వ నమోదును అధునాతన సాంకేతిక ప్రక్రియకు అనుసంధానించడంతో.. 'టీడీపీ సభ్యత్వ నమోదు మేడ్ ఈజీ' అన్నట్టయ్యింది. వాట్సాప్, టెలిగ్రాం యాప్‌లతోనూ సభ్యత్వాలను నమోదు చేసుకునే సాంకేతిక వెసులుబాటు కల్పించడంతో.. ఆండ్రాయిడ్ మొబైల్ చేతిలో వుంటే చాలు.. గ్రామాల్లోని మారుమూల ప్రాంతాల నుంచీ 'సెల్ఫ్ సర్వీస్'గా సభ్యత్వ నమోదు సాగి పోతోంది. మరోపక్క పార్టీ ప్రధాన కార్యదర్శిగా కార్యకర్తల సంక్షేమానికి లోకేష్ తీసుకున్న సాహసోపేత, సంక్షేమ భద్రతా నిర్ణయాలు సైతం అద్భుతమైన ఫలితాలు ఇస్తున్నట్టే కనిపిస్తోంది. లోకేష్ సారథ్యంలో గత ఐదేళ్లలో కార్యకర్తల సంక్షేమానికి పార్టీనుంచి రూ.135 కోట్లు వెచ్చించారు.**

అమరావతి (చైతన్య రథం): అధికార తెలుగుదేశం పార్టీ సభ్యత్వ సూచి సునామీని తలపిస్తోంది. సరిగ్గా 30 రోజుల్లో 51 లక్షలుదాటి సభ్యత్వాలు నమోదు కావడంతో.. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెల్లుబుకుతోంది. సార్వత్రిక ఎన్నికలలో కూటమి సాధించిన అప్రతిహత విజయాన్ని మించి.. పార్టీ సభ్యత్వ నమోదు పరుగులు తీయడాన్ని గమనిస్తే -తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసుకోవాలన్న రాష్ట్ర ప్రజల కాంక్ష కనిపించకపోదు. భాగస్వామ్యపక్షాలతో కలిపి తెలుగుదేశం పార్టీ అధికార పగ్గాలు చేపట్టిన తరువాత -అక్టోబర్ 26న మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి, ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రణాళికా సారథ్యంలో సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టారు. తన సభ్యత్వాన్ని పునరుద్ధరించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌నుంచి గుర్తింపు కార్డు అందుకోవడంతో సభ్యత్వ నమోదు లాంఛనంగా ఆరంభమైంది. ప్రయోగాత్మకంగా పార్టీ ప్రవేశపెట్టిన శాశ్వత సభ్యత్వ తొలి కార్డును ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అందుకున్నారు. ఒక రాజకీయ పార్టీ శాశ్వత సభ్యత్వాలు ఇవ్వడం దేశ రాజకీయాల్లో ఇదే ప్రథమం. ఆ రికార్డు తెలుగుదేశం పార్టీ దక్కించుకుంది. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024-26'లో భాగంగా నెల రోజుల వ్యవధిలో అంటే నవంబర్ 26 సాయంత్రానికి పార్టీ సభ్యత్వాలు 51లక్షల 50వేల 600 దాటాయి. అందులో 52 శాతం కొత్తగా సభ్యత్వం తీసుకున్నవాళ్లుంటే.. 48 శాతం రెన్యువల్ చేసుకున్న వారి సంఖ్య ఉంది. తెలంగాణలోని హైదరబాద్, ఏపీ కలుపుకుని ఒకే రోజున 179 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు ఆరంభమైతే.. మొదటి నెల రోజుల్లో 93, 299 సభ్యత్వాలు నమోదు చేసి రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిచింది. తరువాతి నాలుగు స్థానాల్లో 82,170 సభ్యత్వాలతో కుప్పం సెగ్మెంట్, 77,720 సభ్యత్వాలతో కళ్యాణదుర్గం, 72770 సభ్యత్వాలతో పాలకొల్లు, 66898 సభ్యత్వాలతో మంగళగిరి సెగ్మెంట్లు నిలిచాయి. తెలంగాణలోనూ సభ్యత్వ నమోదు కార్యక్రమం అంచనాలకు మించి సాగుతుండటంతో.. పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు పెల్లుబుకుతున్నాయి. ఈ ప్రక్రియలో క్రియాశీలకంగా పనిచేస్తోన్న నాయకులు, శ్రేణులు, కిందిస్థాయి కార్యకర్తలకు పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్వయంగా ఫోన్లు చేసి అభినందిస్తుంటే.. క్యాడర్ మరింత ఉత్సాహం చూపిస్తున్నారు. పార్టీ చరిత్రలో ఎన్నడూలేని విధంగా తక్కువ సమయంలోనే అత్యధిక సభ్యత్వాలు నమోదవుతుండటంతో అధిష్ఠానం ఆనందం వ్యక్తం చేస్తూనే.. క్యాడర్‌ను మరింత ప్రోత్సహిస్తోంది. సభ్యత్వ నమోదులో అనూహ్య ఫలితాలకు కారణం.. కార్యక్రమానికి సారథ్యం వహించిన విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ సాంకేతిక వ్యూహమేనన్నది కాదనలేని వాస్తవం. సనాతన సంప్రదాయ ప్రక్రియను పక్కనపెట్టి.. సభ్యత్వ నమోదును అధునాతన సాంకేతిక ప్రక్రియకు అనుసంధానించడంతో.. 'టీడీపీ సభ్యత్వ నమోదు మేడ్ ఈజీ' అన్నట్టయ్యింది. వాట్సాప్, టెలిగ్రాం యాప్‌లతోనూ సభ్యత్వాలను నమోదు చేసుకునే సాంకేతిక వెసులుబాటు కల్పించడంతో.. ఆండ్రాయిడ్ మొబైల్ చేతిలోవుంటే చాలు.. గ్రామాల్లోని మారుమూల ప్రాంతాల నుంచీ 'సెల్ఫ్ సర్వీస్'గా సభ్యత్వ నమోదు సాగిపోతోంది. మరోపక్క పార్టీ ప్రధాన కార్యదర్శిగా కార్యకర్తల సంక్షేమానికి లోకేష్ తీసుకున్న సాహసోపేత, సంక్షేమ భద్రతా నిర్ణయాలు సైతం అద్భుతమైన ఫలితాలు ఇస్తున్నట్టే కనిపిస్తోంది. లోకేష్ సారథ్యంలో గత ఐదేళ్లలో కార్యకర్తల సంక్షేమానికి పార్టీనుంచి రూ.135 కోట్లు వెచ్చించారు. గత విధ్వంస పాలకుడి హయాంలో తెదేపా కార్యకర్తలపై కక్షగట్టి అక్రమ కేసుల్లో ఇరికించి వేధించినపుడు.. పార్టీ కుటుంబ కార్యకర్తలను రక్షించుకోవడానికి ఇతోధిక సాయం అందించడమే కాదు, న్యాయ విభాగాలను ఏర్పాటుచేసి కార్యకర్తలకు రక్షణ కవచంగా నిలబడటం కూడా పార్టీ శ్రేణుల్లో అమిత విశ్వాసాన్ని పాదుకొల్పాయి. రూ.100 రుసుం చెల్లించి సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు గతంలో రూ.2 లక్షల ప్రమాద బీమా ఉండేది. ప్రధాన కార్యదర్శిగా లోకేష్ నాయకత్వం ఆరంభమైన తరువాత -కార్యకర్తల ప్రమాద బీమాను రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారు. లోకేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి కార్యకర్తల బాగోగులు చూసుకోవడం ఒక ఎత్తయితే.. గతంలో ఈ మెంబర్‌షిప్ ద్వారా ప్రమాదం జరిగిన ఎన్నో కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా నిలబడింది. మెంబర్‌షిప్ ద్వారా కార్యకర్తల కుటుంబాల్లో విద్యార్థుల చదువులకు ఆర్థిక సహాయం అందించింది తెలుగుదేశం పార్టీయే. మరోపక్క ఏ పరిస్థితిలోనైనా తెలుగుదేశం పార్టీ కార్యకర్త కన్నుమూస్తే.. కుటుంబ సభ్యుడే దూరమైనంతగా బాధపడే పార్టీ.. అంత్యక్రియలకు రూ.పదివేలు అందిస్తోంది. ఇలా.. కార్యకర్తలకు అన్ని విధాలా పార్టీ బలమవుతుంటే.. అత్యధిక సభ్యత్వాలతో పార్టీని కార్యకర్తలు మరింత బలోపేతం చేస్తున్నారు. భారత రాజకీయ చరిత్రలోనే ఏ పార్టీకి లేనటువంటి కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీ సొంతం చేసుకోవడం ఒక రికార్డు అయితే.. తన రికార్డును తానే తిరగరాసేందుకు భారీ సభ్యత్వ నమోదుతో తెలుగుదేశం పార్టీ పరుగులు పెట్టడం మరో రికార్డు. నేతలు సైతం పోటాపోటీగా సభ్యత్వ నమోదులో ఉత్సాహం చూపిస్తుంటే.. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు సూచీ.. స్టాక్ మార్కెట్‌లో బుల్ రేస్‌లా పైపైకి దూసుకుపోతోంది.

ప్రతి గ్రామంలోని, ప్రతి బూత్‌లోను పోటీ పడి మరీ సభ్యత్వం తీసుకోవడం తెలుగుదేశం పార్టీపైన ప్రజలు, కార్యకర్తలు, అభిమానుల విశ్వాసం తేటతెల్లం చేస్తోంది. అంచనాలకు మించి సభ్యత్వ నమోదు పరుగులు తీస్తుంటే.. సోషల్ మీడియాతో అధిష్ఠానం మరింత ఉత్సాహపరుస్తోంది. "టీడీపీ అభిమానులారా... రండి! ఇదే స్ఫూర్తితో మరిన్ని రికార్డులు సృష్టిద్దాం!! తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని ఇప్పుడు మీ మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ నుంచి సులభంగా ఆన్‌లైన్లోనే తీసుకోండి. వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా సభ్యత్వాలు నమోదు చేసుకోండి. వికసిత ఆంధ్ర -2047 లక్ష్య సాధనకు కంకణం కట్టుకున్న తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడం ద్వారా -అభివృద్ధి విజయంలో మీవంతు పాత్ర పోషించండి' అంటూ ఉత్సాహపర్చడం విశేషం.

**ఒక రాజకీయ పార్టీ శాశ్వత సభ్యత్వాలు ఇవ్వడం దేశ రాజకీయాల్లో ఇదే ప్రథమం. ఆ రికార్డు తెలుగుదేశం పార్టీ దక్కించుకుంది. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024-26'లో భాగంగా నెల రోజుల వ్యవధిలో అంటే నవంబర్ 26 సాయంత్రానికి పార్టీ సభ్యత్వాలు 51లక్షల 50వేల 600 దాటాయి. అందులో 52 శాతం కొత్తగా సభ్యత్వం తీసుకున్నవాళ్లుంటే.. 48 శాతం రెన్యువల్ చేసుకున్న వారి సంఖ్య ఉంది. తెలంగాణలోని హైదరబాద్, ఏపీ కలుపుకుని ఒకే రోజున 179 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు ఆరంభమైతే.. మొదటి నెల రోజుల్లో 93, 299 సభ్యత్వాలు నమోదు చేసి రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిచింది.**



చైతన్యరథం

# మన ప్రజాస్వామ్య బలం.. రాజ్యాంగమే

- గత ఐదేళ్లలో దారుణంగా రాజ్యాంగ ఉల్లంఘనలు
- వాక్‌స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛపై యువగళం పాదయాత్రలో గళమెత్తాను
- వచ్చే విద్యాసంవత్సరం నుండి పిల్లలకు బాలల రాజ్యాంగం పుస్తకాలు
- స్ఫూర్తి ప్రదాతల చరిత్రను కూడా పొందుపరుస్తాం
- రాజ్యాంగంపై ప్రజల్లో చైతన్యం తేవాలి
- 75వ రాజ్యాంగ దినోత్సవంలో మంత్రి నారా లోకేష్



అమరావతి(చైతన్యరథం): మన ప్రజాస్వామ్య బలం మన రాజ్యాంగమేనని,అయితే రాష్ట్రంలో గత పాలకులు రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన సాగించారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తప్పుబట్టారు. రాజ్యాంగ నిబంధనలకు ఉల్లంఘించి గత పాలకులు విధించిన అనేక ఆంక్షల మధ్య పాద యాత్ర సాగించి గత ఐదేళ్లలో రాజ్యాంగం విలువ తెలుసుకున్న మొదటి వ్యక్తిని తానేనన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... పాదయాత్రలో ఎప్పుడు తన చేతిలో ఒక పుస్తకం ఉంచుకుని, అడ్డగోలు ఆంక్షలకు సంబంధించి అధికారులతో మాట్లాడేటపుడు కొన్ని అంశాలను నోట్ చేసుకున్నానన్నారు. ఆర్టికల్ 19 ప్రకారం వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛపై అప్పట్లో గళమెత్తానని పేర్కొన్నారు. నేను పాదయాత్ర చేసేటప్పుడు నాటి పాలకులు, అధికారులు రాజ్యాంగ నిబంధనలను పాటించలేదు. నాతోపాటు అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబును సైతం ఎన్నో ఇబ్బందు లకు గురిచేశారు. దాని ఫలితంగా గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు.



రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులు, ప్రజా ప్రతినిధులపై ఉంది. ఈ సందర్భంగా విద్యా శాఖ మంత్రిగా నేను ఒకనిర్ణయం తీసుకున్నాను.వచ్చే విద్యా సంవత్సరం నుండి పిల్లలకు కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ఫర్ చిల్డ్రన్ అనే పేరుతో ప్రాథమిక హక్కులు, ఇతర అంశాలు, స్వాతంత్ర్య సమర యోధుల చరిత్ర తెలిసే విధంగా బాలల రాజ్యాంగ పుస్తకాలు రూపొందించి అందించాలని నిర్ణయించాం.రాజ్యాంగంలో ఏమి రాశారనే అంశంపై ప్రజాచైతన్యం అవసరం. లేకపోతే సమాజం నష్టపోతుంది. ప్రిన్సిపల్ జస్టిస్, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి అంశాల గురించి అందరూ తెలుసుకోవాల్సి ఉంది. రాజ్యాంగంపై చైతన్యం కలిగించేందుకు స్కూలు పిల్లలకు ఇంటరాక్టివ్ యాక్టివిటీస్, పజిల్స్, క్విజ్ వంటివి పెట్టాలని నిర్ణయించాం. దేశానికి రోల్ మోడల్స్ అయిన మహాత్మాగాంధీ, నెహ్రూ, అంబేద్కర్, సర్దార్ పటేల్, మౌలానా అజాద్, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయుల జీవిత చరిత్రకు పిల్లలకు అందించే బాలల రాజ్యాంగ పుస్తకంలో పొందుపరుస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

## ప్రముఖులతో కమిటీ

న్యాయ నిపుణులు, విద్యావేత్తలు, పాలసీ మేకర్స్, ప్రజాప్రతినిధులు, చైల్డ్ రైట్ ఆర్గనైజేషన్ ప్రతినిధులతో కమిటీ వేసి, వారి సూచనల మేరకు బుక్ రూపొందించాలని నిర్ణయించాం. ఈ పుస్తకాన్ని స్కూల్ కరిక్యులమ్‌లో భాగం చేస్తాం. టీచర్లకు అవసరమైన శిక్షణ ఇస్తాం. అంతేకాకుండా ఈ పుస్తకాలు పెద్దఎత్తున లైబ్రరీలకు పంపిణీ చేయాలని నిర్ణయించాం. రాజ్యాంగం అందరికీ సమానంగా అమలు కావాలి. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో రాజ్యాంగాన్ని సరిగా అమలుచేయక పోవడంవల్ల ప్రజలంతా నష్టపోయారు, అందులో మేము కూడా ఉన్నాం. అధికారులు రాజ్యాంగాన్ని అందరికీ సమానంగా అమలుచేయాలని కోరుకుంటున్నాను. రాబోయే ఐదేళ్లలో ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ తేవాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని కష్టపడుతున్నాం.రాజ్యాంగంలో ప్రజల కోసం అని ఉంది, నేను మాత్రం పిల్లల కోసం అనే దాన్ని బలంగా నమ్ముతాను. పిల్లలే మన భవిష్యత్తు, పిల్లలే మన సంపద, రాబోయే రోజుల్లో భారతదేశం నెం.1గా ఎదగడం బాలలపైనే ఆధారపడి ఉందని మంత్రి లోకేష్ అన్నారు.

## ప్రశ్నించే ధైర్యాన్నిచ్చిన రాజ్యాంగం

ఎంతో మంది త్యాగాల ఫలితం స్వాతంత్ర్యం. కానీ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది మాత్రం నవంబర్ 26, 1950నే. రాజ్యాంగం అమలు అయిన తరువాతే అందరూ సమానం అనే భావన వచ్చింది, మాట్లాడే హక్కు వచ్చింది, ప్రశ్నించే ధైర్యం ఇచ్చింది. స్వేచ్ఛ,సమానత్వం,సోదరభావం అందించింది రాజ్యాంగం. మనతో పాటు అనేక దేశాలు స్వాతంత్ర్యం సాధించుకున్నా అభివృద్ధి చెందలేదు, సంక్షోభంలోకి వెళ్లిపోయాయి.కానీ మనం సూపర్ పవర్‌గా ఎదుగుతున్నాం. అది మన రాజ్యాంగానికి ఉన్న గొప్పతనం. అనేక కులాలు, భాషలు, ప్రాంతాలతో కూడిన దేశంలో ఎన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నా మనం నిలబడ్డాం. అది మన రాజ్యాంగం సత్తా. ఈ సందర్భంగా రాజ్యాంగ రూపకర్తలను మనం స్మరించుకోవాలి. రాజ్యాంగం ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఒక చరిత్ర. సామాన్య దళిత కుటుంబంలో పుట్టి దేశానికి స్వేచ్ఛ, ప్రజలకు ప్రాథమిక హక్కులు, రక్షణ కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్. రాజ్యాంగం దుర్వినియోగం అయ్యిందని తెలిస్తే దానిని కాల్చే మొదటి వ్యక్తిని నేనే అని ధైర్యంగా చెప్పిన వ్యక్తి అంబేద్కర్. మన ప్రజాస్వామ్యం బలం మన రాజ్యాంగం. ప్రపంచంలోనే ఉత్తమ రాజ్యాంగం మనది.దీని వెనుక ఎంతో మంది కృషి ఉందని మంత్రి లోకేష్ చెప్పారు.

## రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు

అంతకు ముందు మంత్రి లోకేష్ ఒక ప్రకటనలో ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం ఉన్న మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వం, ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగందే కీలక పాత్ర అన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో రాజ్యాంగ నిర్మాతలైన బీఆర్ అంబేద్కర్, న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణులు, స్వాతంత్ర సమర యోధుల సేవలను స్మరించుకోవడం మన కర్తవ్యవ అని పేర్కొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్‌కు విరాళాలు

### మంత్రి లోకేష్‌కు చెక్కులు అందజేత

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్)కి పలువురు దాతలు విరాళాలు అందజేశారు. ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను మంగళవారం కలిసి సీఎంఆర్‌ఎఫ్‌కు పలువురు విరాళాలు అందజేశారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు, ప్రజలు కలిసి రూ.10,50,000 చెక్కును మంత్రి లోకేష్‌కు అందజేశారు. రాజమండ్రికి చెందిన జి.గోవిందరావు రూ.5 లక్షల విరాళం అందజేశారు. విజయవాడకు చెందిన ట్వేల్స్ క్లాతింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యజమాని గమిని నవీన్ రూ.5 లక్షల చెక్కును అందజేశారు. ప్రజారాజధాని అమరావతి నిర్మాణం కోసం ప్రత్తిపాడు నియోజకవర్గం పెదనందిపాడు మండలం వుసులూరుకు చెందిన గింజుపల్లి వీరయ్య చౌదరి రూ.2 లక్షల విరాళం అందజేశారు. శ్రీకాళహస్తికి చెందిన ఎన్.పున్నారావు రూ.లక్ష విరాళం అందజేశారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన వారికి మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు.









చైతన్యరథం

## ప్రజాదర్బార్ సమస్యల పరిష్కారానికి..

# మంత్రి నారా లోకేష్ ప్రాధాన్యత




- సంబంధిత శాఖలతో ఎప్పటికప్పుడు సమన్వయం
- త్వరితగతిన పరిష్కారానికి సిబ్బందికి ఆదేశాలు
- మంత్రి చొరవతో వినతులకు శీఘ్రుగతిన మోక్షం
- 47వ రోజు మంత్రి లోకేష్ ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరణ



అమరావతి (చైతన్యరథం): ప్రజాదర్బార్‌లో వచ్చే వినతుల పరిష్కారానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులను సంబంధిత శాఖలకు పంపి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తన సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి లోకేష్ చొరవతో సమస్యలు త్వరితగతిన పరిష్కారానికి నోచుకుంటున్నాయి. కాగా ఉండవల్లి నివాసంలో మంగళవారం 47వ రోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్‌కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. మంత్రిని స్వయంగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. బాధితులకు అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

### టీడీపీ సానుభూతిపరులనే కక్షతో అక్రమ కేసులు

టీడీపీ సానుభూతిపరులమనే కక్షతో గత వైసీపీ పాలనలో తమపై అక్రమంగా కేసులు నమోదు చేయడంతో పాటు విలువైన తమ భూములు ఆక్రమించుకున్నారని సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం రెక్కమానుకు చెందిన కుమ్మరసాని సుధాకర్.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి వైసీపీ ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి కుటుంబం దురాగతాలతో ఊరు విడిచి వెళ్లాల్సి వచ్చిందని కన్నీటి పర్యంతమయ్యారు. విచారించి తమపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయడంతో పాటు తమ భూములను తిరిగి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

నెల్లూరు జిల్లా ముత్తుకూరులో తమ 320 చదరపు గజాల స్థలాన్ని ఆరుగుంట శ్రీనివాసులురెడ్డి కుటుంబం ఆక్రమించిందని, విచారించి తగిన న్యాయం చేయాలని పూడిపర్తి గ్రామానికి చెందిన పోలిరెడ్డి ఇందిరమ్మ.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. అయినప్పటికీ దౌర్జన్యంగా తమ స్థలంలో నిర్మాణాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదన్నారు. కబ్జాదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

గుంటూరు జిల్లా తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న తన తండ్రి గుండెపోటుతో 2006లో మరణించారని, అన్ని అర్హతలు ఉన్న తనకు కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశం కల్పించాలని నర్సరావుపేట మండలం రావిపాడుకు చెందిన సరిశెట్టి సాయి సునీత కుమారి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

తనను లైంగికంగా వేధించిన తణుకు ఎస్‌సిఐఎమ్ ప్రభుత్వ కళాశాల సూపరిండెంట్ కేవీఎస్ రాజేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న తానేటి రాజేశ్వరి ఫిర్యాదు చేశారు. సూపరిండెంట్‌పై ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పైగా తనను అక్రమంగా చింతలపూడికి బదిలీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయం చేయడంతో పాటు అక్రమ బదిలీని నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

గుంటూరులోని ఎన్టీఆర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ(గుంటూరు మిర్చియార్డ్)లో కమీషన్ ఏజెంట్ లైసెన్స్‌లు మంజూరు చేయాలని షేక్ చిన్నబాజి, టి.లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. 2018లో కుటుంబ జీవనోపాధి కోసం కొంతమందికి మిర్చి వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించేందుకు కమీషన్ లైసెన్స్‌లు మంజూరుకు అప్పటి పాలకవర్గం, యార్డ్ సెక్రటరీ తీర్మానం చేశారని, అనంతరం వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన కుటుంబాలకు న్యాయం చేయాలని కడప జిల్లా యర్రగుంట్ల మండలం ఇండ్లసిద్ధాయపల్లె భూ నిర్వాసితులు.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. హామీ ఇచ్చిన విధంగా డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.


















చైతన్యరథం

# ఏపీలో పర్యాటక రంగానికి ఊతమివ్వండి

- పర్యాటక అభివృద్ధికి కేంద్ర సహకారం అవసరం
- జాతీయ పర్యాటక విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలి
- ప్రసాద్ స్కీమ్ ద్వారా అరసవల్లి, మంగళగిరి క్షేత్రాలు అభివృద్ధి చేయాలి
- కేంద్ర పర్యాటక మంత్రి షెకావత్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వినతి



ఢిల్లీ: రాష్ట్రానికి మకుటాయమానంగా నిలిచే పర్యాటక ప్రాజెక్టులకు కేంద్రం తగిన విధంగా సహకరించి, వాటి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్న పవన్ కళ్యాణ్ మంగళవారం ఉదయం షెకావత్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రాభివృద్ధిలో కీలకమైన పర్యాటక రంగ ప్రాజెక్టుల గురించి చర్చించారు. కేంద్ర పథకాల సహాయంతో రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి సంబంధించి అంశాలను కేంద్ర మంత్రి ఎదుట ఉంచారు. ఈ సందర్భంగా షెకావత్‌కు రాష్ట్రానికి సంబంధించిన వివిధ రకాల పర్యాటక ప్రాజెక్టులు, సర్క్యూట్‌ల గురించి పవన్ వివరించారు. వాటికి సంబంధించిన నిధుల విడుదల, భవిష్యత్తులో సహకారంపై కూలంకషంగా చర్చించారు. ఇందుకు షెకావత్ సానుకూలంగా స్పందించారు. కేంద్రం నుంచి తగిన మద్దతు, ప్రోత్సాహం, సహకారం ఎల్లపుడూ ఉంటుందని పవన్ కళ్యాణ్‌కి హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి షెకావత్‌తో పవన్ చర్చించిన వివిధ ప్రాజెక్టులు ఇవే..

### గండికోట, అఖండ గోదావరి, సూర్యలంక బీచ్‌లకు ప్రత్యేక నిధులు

కేంద్ర పర్యటకశాఖ 'స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ (సాస్కి)'ప్యాకేజీ కింద రాష్ట్రం ప్రతిపాదించిన గండికోట, అఖండ గోదావరి, సూర్య లంక బీచ్‌లకు రూ.250 కోట్లను వెంటనే విడుదల చేయాలి. ఈనిధుల ద్వారా ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు పర్యాటకులను ఆకర్షించే ఏర్పాట్లువెనువెంటనే ప్రారంభం అవుతాయి. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులను తగినవిధంగా అభివృద్ధిచేయడంద్వారా రాష్ట్రంలోని పర్యాటకులనే కాకుండా, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించవచ్చు. ప్రస్తుతం పర్యా టకం మీద దేశవ్యాప్తంగా ప్రజల్లో ఆసక్తి పెరిగిన దృష్ట్యా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ఎంతైనా అవసరం.

### స్వదేశ్ దర్శన్ 2.0 ప్రోగ్రాం పరిధిలోకి మూడు ప్రాజెక్టులు

స్వదేశ్ దర్శన్ 2.0 ప్రొగాం కింద రాష్ట్రం నుంచి 4 ప్రాజెక్టులను ప్రతిపాదించగా దానిలో మూడు ప్రాజెక్టు లకు కేంద్రం మంజూరు చేసింది. స్వదేశ్ దర్శన్ 2.0 ద్వారా ఈ మూడు ప్రాజెక్టుల ప్రాధాన్యాన్ని వివరించారు.

**అరకు-లంబసింగి:** ఇది ఎకో టూరిజం, అడ్వెంచర్ కేటగిరిలోకి వచ్చే పర్యాటక ప్రాజెక్ట్. ప్రకృతి సోయగా ల ఆస్వాదన, సాహసాలతో కూడిన ట్రెక్కింగ్, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రత్యక్షంగా తిలకించేలా ఏర్పాట్లు చేయవచ్చు.

**కోనసీమ:** గోదావరి బ్యాక్ వాటర్‌ను ఉపయోగించు కొని కేరళ తరహాలో పర్యాటకుల్ని ఆకర్షించే ప్రాజెక్టు ఇది. కోనసీమ సంస్కృతి, సంప్రదాయం తెలుసు కొంటూ,ప్రజలతో ప్రత్యక్ష మమేకవుతూ వారి ఆతిథ్యం స్వీకరించేలా ఏర్పాట్లు చేయవచ్చు. కేరళలో కనిపించే మాదిరి హౌస్ బోట్లు, నది తీరంలో చక్కటి వసతి ఏర్పాట్లు చేయనున్నారు.

**శ్రీశైలం:** ఆధ్యాత్మిక,సాంస్కృతిక పర్యాటక సెక్టార్ లో శ్రీశైలం అభివృద్ధిచేయాలి. స్వామి వారి ఆలయానికి అనుసంధానంగా నల్లమల అడవుల్లో అందమైన కాటే జీలు, సఫారీ, ట్రెక్కింగ్‌లతో పాటు ఇతర ఆధ్యాత్మిక ప్రాంతాలను ఇందులో భాగం కానున్నాయి.

### ప్రసాద్ స్కీంలోకి అరసవల్లి, మంగళగిరి ఆలయాలు

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రసాద్ (పిలిగ్రిమెజ్ రెజువెనేషన్ అండ్ స్పిరిట్యువల్, హెరిటేజ్, ఆగ్మెంటేషన్ డ్రైవ్) స్కీంను రాష్ట్రంలోని అరసవల్లి, మంగళగిరి ఆలయాలకు అమలు చేయాలి. వీటిని ప్రసాద్ స్కీంలో చేర్చడం ద్వారా ఉత్తరాంధ్ర, అమరావతి రీజియన్లలో కీలకమైన ఆలయాలకు కొత్త కళ వస్తుంది. సౌకర్యాలు పెరుగుతాయి. భక్తులు, పర్యాటకులు పెరుగుతారు. దీంతో పాటు స్థానికులకు ఉపాధి పెరిగి, వారి జీవనశైలి మెరుగవుతుంది.

### పర్యాటక భవన్‌కు సాయం

రాష్ట్ర రాజధాని ప్రాంతం అమరావతిలో నిర్మించ తలపెట్టిన అత్యాధునిక పర్యాటక భవన్‌కు కేంద్ర పర్యాటక శాఖ ఎంవోటీగా రూ.80కోట్లు విడుదల చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త పర్యాటక శాఖల కార్యాలయాలు దీనిలో ఏర్పాటు చేస్తారు. దీంతోపాటు పర్యాటక భవన్‌లో తగిన సదుపాయాలు, పర్యాటకులకు అవసరం అయ్యే సమాచారం లభిస్తుంది. దీంతో పాటు రాష్ట్ర పర్యాటకాన్ని మార్కెటింగ్ చేసుకోవడానికి కేంద్రం తగిన విధంగా సహకారం అందించాలి. కేంద్రం చేసే గ్లోబల్ పర్యాటక మార్కెటింగ్ లోనూ తప్పనిసరిగా చూడాల్సిన ప్రదేశాల్లో ఆంధ్రప్రదేశ్‌ను ప్రమోట్ చేయాలి. రాష్ట్ర పర్యాటక ప్రాజెక్టులకు చోటు కల్పించాలి.

### రాష్ట్రంలో జాతీయ పర్యాటక యూనివర్శిటీ

పర్యాటకులను ఆకర్షించేలా, ఈ రంగంలో విద్యార్థులకు నైపుణ్యాలను అందించే జాతీయ పర్యాటక యూనివర్శిటీని ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పాలి. దీంతో గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతున్న దేశానికి సేవ చేసే నైపుణ్యవంతులైన యువతను తీర్చిదిద్దే అవకాశం రాష్ట్రానికి వస్తుంది. ఎంతో చారిత్రక, సాంస్కృతిక నేపథ్యం, విభిన్న పర్యాటక ప్రాంతాలు కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జాతీయ పర్యాటక యూనివర్శిటీకి అనుకూలంగా ఉంటుంది. దీనిని పరిశీలించాలి.

### బ్లూఫ్లాగ్ బీచ్‌లుగా మార్చేందుకు సహకరించాలి

974 కిలోమీటర్ల మేర దేశంలోనే రెండో అతి పెద్ద తీర ప్రాంతం రాష్ట్రానికి ఉంది. రాష్ట్రంలో 283 బీచ్ లున్నప్పటికీ రుషికొండ బీచ్ మాత్రమే రాష్ట్రంలో బ్లూఫ్లాగ్ బీచ్ గా గుర్తింపు పొందింది. దేశం మొత్తం మీద 12 బ్లూఫ్లాగ్ బీచ్‌లు ఉండగా, వాటి సంఖ్య మరింత పెంచేందుకు కేంద్రం చేస్తున్న కృషి అభినందనీయం. రాష్ట్రంలోనూ బ్లూఫ్లాగ్ బీచ్‌లుగా మరిన్ని బీచ్‌లను తీర్చిదిద్దడానికి కేంద్రం సహకరించాలి. బ్లూఫ్లాగ్ బీచ్‌లు.. విదేశీ పర్యాటకులను ఆకర్షిం చటంతోపాటు పర్యావరణహితంగా, ఉపాధి మార్గంగా అవి ఎంతగానో తోడ్పడతాయి. రాష్ట్ర టూరిజం ఎకా నమీ పెరగడానికి ఉపయోగపడతాయి.

ఈ భేటీ సందర్భంగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి షెకావత్‌ని పవన్ కల్యాణ్ సత్కరించి, ఆంధ్రప్రదేశ్ హస్తకళల విశిష్టతను తెలిపే జ్ఞాపికలు బహూకరిం చారు. తిరుపతిలో విడుదల చేసిన వారాహి డిక్లరేషన్ ప్రతిని అందచేశారు. ప్రతిగా పవన్‌కల్యాణ్‌కి రాజస్థాన్ పగిడీని అలంకరించి, జ్ఞాపికతో షెకావత్ సత్కరిం చారు. ఈ సమావేశంలో లోక్‌సభ సభ్యులు వల్లభనేని బాలశౌరి, తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఏఐఐబీ ప్రాజెక్ట్ గడువు పొడిగించండి

- రుణంలోనూ వెసులుబాట్లు ఇవ్వాలి
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ వినతి

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రోడ్ల ప్రాజెక్ట్ (ఏపీ ఆర్ఆర్‌పీ) కోసం ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ) నుంచి తీసుకొన్న రుణానికి సంబంధించి కొన్ని వెసులుబాట్లు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న పవన్ మంగళవారం నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రూ. 3834.52 కోట్ల ఏఐఐబీ ప్రాజెక్టును 2026, డిసెంబర్ 31 వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు ఉన్న గడువు సరిపోదని తెలిపారు. అలాగే ఏపీ గ్రామీణ రహదారి ప్రాజెక్ట్‌లో కొన్ని మార్పులు చేయాలని కోరారు. రుణ ఒప్పందంలో పేర్కొన్న ప్రకారం రీయింబర్స్‌మెంట్ పద్ధతిలో కాకుండా పనులు చేపట్టేందుకు ముందుగానే నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం ఉన్న 70 (ఏఐఐబీ): 30 (ఏపీ ప్రభుత్వం) విధానాన్ని 90: 10 గా మార్చాలని కోరారు.

### పిఠాపురంలో ఆర్వోబీ ఏర్పాటు చేయండి

పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో సామర్లకోట - ఉప్పాడ రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణం అవసరం ఉందని, సత్వరమే ఈ ఆర్వోబీని మంజూరు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఢిల్లీలో అశ్విని వైష్ణవ్‌తో పవన్ సమావేశమై పిఠాపురంలోని శ్రీపాద వల్లభ స్వామి దేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం నాలుగు ముఖ్యమైన రైళ్ళకు పిఠాపురం రైల్వే స్టేషన్లో హాల్ట్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నాందేడ్ - సంబల్పూర్ నాగావళి ఎక్స్‌ప్రెస్, నాందేడ్ - విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం- సాయి నగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్, ఏపీ ఎక్స్‌ప్రెస్ (విశాఖపట్నం - న్యూఢిల్లీ)కి పిఠాపురంలో హాల్ట్ అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల తన మహారాష్ట్ర పర్యటనలో తిరుపతికి నేరుగా రైలు ఏర్పాటు చేయాలని లాతూరు ప్రజలు చేసిన విన్నపాన్ని రైల్వేశాఖ మంత్రి ముందు పవన్ ఉంచి, ఈ ప్రతిపాదనను పరిశీలించాలని కోరారు.

### ఉపాధి పనుల అంచనా వ్యయం పెంచాలి

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం, అంగన్వాడీ, వ్యవసాయ ఉత్పత్తుల గిడ్డంగులు, మహిళా స్వయం సహాయక సంఘాల భవనాల నిర్మాణాలకు సంబంధించి అంచనా వ్యయం నిధులను పెంచాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ అయిన పవన్ పలు కీలకమైన అంశాలపై చర్చించారు. ఉపాధి పథకంలో కూలీల బడ్జెట్‌ను పెంచడం ఎంతో ప్రయోజనకరం. ఉపాధి పనుల్లో భాగంగా పీఎమ్ ఆవాస్ యోజన ద్వారా ఇళ్లు కట్టుకోవడానికి 90 రోజులు పని దినాలు ఉంటాయి. అలాంటి వారికి అదనంగా 100 రోజుల పని దినాలు కల్పించాలనేది మా ఆలోచన. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము. దీంతో పాటు ఉపాధి నిధులతో శ్మశానవాటికలు, పంచాయతీ భవనాలకు ప్రహరీల నిర్మాణం, దోబీఘాట్ లు, ఆరోగ్య సబ్ సెంటర్లు, గ్రామాల్లో తాగునీటికి అవసరమైన పనులు చేసేందుకు అవకాశం ఇస్తే గ్రామీణులకు మరింత ఉపయోగపడుతుంది. అలాగే వాటర్ షెడ్ పథకం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరం. ముఖ్యంగా కరవు ప్రాంతాల్లో ఎంతో ఉపయోగపడే ఈ పథకానికి రాష్ట్ర వాటా నిధులను తగ్గించి 90: 10 దామాషా ప్రకారం నిధుల కేటాయింపులు జరపాలని పవన్ కోరారు.



గ్రామీణ రోడ్లను ఆధునీకరించడానికి ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన, ఏపీ రూరల్ రోడ్డు ప్రాజెక్టు, నాబార్డు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ముందుకు వెళ్తున్నాం. రాష్ట్రంలో 2,643 గ్రామాలకు అనుసంధాన రోడ్లు వేయాలని గుర్తిస్తే, దానిలో పీఎం గ్రామీణ సడక్ యోజన కింద 413 రోడ్లు నిర్మాణానికి మాత్రమే అనుమతి లభించింది. 2,230 గ్రామాలకు ఇంకా అనుసంధాన రోడ్లు వేయాల్సి ఉంది. గ్రామీణ సడక్ యోజన - 4 కింద గ్రామాల్లోని అంతర్గత రహదారులు కూడా బాగు చేసుకువేందుకు అవకాశం కల్పించాలి. 100 జనాభా దాటిన గ్రామాలకు సైతం అనుసంధాన రోడ్లు వేసుకునేందుకు పథకంలో చోటు కల్పించాలని కేంద్ర మంత్రిని పవన్ కోరారు.

చైతన్యరథం

## సీఎం చంద్రబాబును కలిసిన నూకసాని



అమరావతి(చైతన్యరథం): సచివాలయంలో మొదటి బ్లాక్‌లో మంగళవారం ముఖ్య మంత్రి చంద్రబాబును పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ కలిశారు. రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏపీటీడీసీ ఉద్యోగులు సీఎం సహాయనిధికి సమకూర్చిన రూ.4.74 లక్షల చెక్కును అందజేశారు.

## పార్లమెంట్‌లో టీడీపీకి కొత్త కార్యాలయం

ఢిల్లీ: నూతన పార్లమెంట్ భవనంలో తెలుగుదేశం పార్టీకి కేటాయించిన కొత్త కార్యాయం నుంచి మంగళవారం పార్టీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు కార్యకలాపాలు ప్రారంభించారు. పార్లమెంటు మొదటి అంతస్తులో టీడీపీకి కేటాయించిన కార్యాలయం నుంచి కార్యకలాపాలు ప్రారంభించడం సంతోషంగా ఉందని టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. మొదటి అంతస్తులోని ఎఫ్09 నుంచి ఇకపై టీడీపీ పార్లమెంటరీ పార్టీ కార్యకలాపాలు కొనసాగుతాయన్నారు. నూతన పార్లమెంటులో ప్రధాని, కేంద్ర మంత్రుల కార్యాలయాలు ఉన్న మొదటి అంతస్తులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఉండటం గర్వంగా ఉందన్నారు.



## రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకెళదాం

**- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



అమరావతి (చైతన్యరథం): రాజ్యాంగం ఇచ్చిన హక్కులతోనే అందరికీ సమన్యాయం జరుగుతోందని, అందుకే రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. రాజ్యాంగ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం తన ఛాంబర్‌లో జరిగిన రాజ్యాంగ వ్యవస్థాపక దినోత్సవం వేడుకల్లో భాగంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయులుతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మంత్రి గొట్టిపాటి నివాళులు అర్పించారు. అంబేద్కర్ కలలు కన్న రాజ్యాంగ స్ఫూర్తిని అందరూ ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగం సక్రమంగా అమలు కావడం వల్ల రాష్ట్రంలో బడుగు,బలహీనవర్గాలకు మంచి జరుగుతుందని పేర్కొన్నారు.

## తీవ్ర వాయుగుండం..

**- నేడు తుపానుగా మారే అవకాశం**

**- ఐదు రోజులపాటు రాష్ట్రంలో వర్షాలు**



అమరావతి (చైతన్యరథం): నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలపడి మంగళవారానికి తీవ్ర వాయుగుండంగా మారింది. ప్రస్తుతానికి ట్రింకోమలీకి ఆగ్నేయంగా 310కిమీ దూరంలో, నాగపట్నానికి దక్షిణ-ఆగ్నేయంగా 590కి.మీ, పుదుచ్చేరికి దక్షిణ-ఆగ్నేయంగా 710 కి.మీ, చెన్నైకి దక్షిణ-ఆగ్నేయంగా 800 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ బుధవారం తుపానుగా మారే అవకాశం ఉంది. తదుపరి 2రోజులలో శ్రీలంక తీరం దాటి ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ తమిళనాడు తీరం వైపు ప్రయాణించే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఈ నెల 29 వరకు రాయలసీమ, దక్షిణ కోస్తా, ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. రానున్న 24 గంటల్లో నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో, రానున్న 48 గంటల్లో అన్నమయ్య, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో, ఈనెల 30 నుంచి ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 45 కి.మీ వేగంతో గాలులు వీస్తాయి. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ హెచ్చరించారు. ఇలాఉంటే రాష్ట్రంలోని అన్ని పోర్టుల్లో అధికారులు ఒకటో నంబరు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు.

## 2021 తర్వాత ఆగిపోయిన

# నిధులను పునరుద్ధరించండి

- మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వడానికి రాష్ట్రం సిద్ధంగా ఉంది
- కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి రాజీవ్ రతన్ సింగ్‌కి ఉప ముఖ్యమంత్రి పవన్ విజ్ఞప్తి



ఢిల్లీ: పంచాయతీరాజ్ వ్యవస్థను సమ్మిళితం చేసి ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చేందుకు ప్రతిపాదించిన రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ (ఆర్జీఎస్ఏ) ప్రోగ్రాం కింద ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం నుంచి అందాల్సిన నిధులు 2021 నుంచి కొన్ని కారణాల రీత్యా అందలేదని, వాటిని వెంటనే విడుదల చేయాలని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రతన్ సింగ్‌ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా పవన్ కళ్యాణ్ మంగళవారం రాజీవ్ రతన్ సింగ్‌తో భేటీ అయి, పంచాయతీరాజ్ నిధులు, కేంద్ర ప్రోత్సాహకం, సహకారంతోపాటు కీలకమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రతిపాదిత అంశాలను పవన్ కళ్యాణ్.. కేంద్ర మంత్రి ముందు ఉంచారు.

పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేసేందుకు అవసరమైన భవనాల నిర్మాణం, సిబ్బందికి శిక్షణ, సౌకర్యాల కల్పనకు ఉద్దేశించిన రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ యోజన పథకం కింద 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ రూ.215.8 కోట్లకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. అయితే ఈ పథకం కింద 2021 సంవత్సరం తర్వాత రాష్ట్రానికి నిధుల విడుదల పూర్తిగా ఆగిపోయింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి సంబంధించి 40 శాతం మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వడానికి, బ్యాక్‌లాగ్ నిధులకు సంబంధించిన మ్యాచింగ్ గ్రాంటు రూ.42.26 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ప్రతిపాదించిన నిధుల్లో మొదటి విడతగా రూ.107.90 కోట్లను వెంటనే విడుదల చేయండి. 3 లక్షల మంది ఉద్యోగులకు శిక్షణ, రెండు డీపీఆర్సీ భవనాల నిర్మాణం, 200 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, 500 మారుమూల గ్రామ పంచాయతీలకు కంప్యూటర్ల ఏర్పాటు అవసరం ఉంది. వాటికి ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయి. అలాగే రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఏపీఎస్ఐఆర్డీపీఆర్)కి శాశ్వత భవనం లేదు. దీని నిర్మాణ నిమిత్తం రూ.20 కోట్లు ఇవ్వాలని కేంద్ర మంత్రికి పవన్ విజ్ఞప్తి చేశారు.

### కేంద్రానికి కృతజ్ఞతలు

15వ ఆర్థిక సంఘం నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తూ, రాష్ట్రాభివృద్ధికి తోడ్పడుతున్న కేంద్రానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. సెప్టెంబరులో మొదటి విడత నిధులుగా రూ.998.74 కోట్లు విడుదల చేయడం సంతోషకరం. రెండో విడత నిధుల కోసం రూ.1052.46 కోట్లను ప్రతిపాదించాం. అలాగే గతంలో వివిధ కారణాలరీత్యా పెండింగ్‌లో ఉండిపోయిన రూ.63.73 కోట్ల నిధులను కూడా రెండో విడత నిధులతో విడుదల చేయాలని పవన్ కోరారు.

## పోలీసులను వారి పని వారిని చేసుకోనివ్వండి

**- ఢిల్లీలో మీడియాతో ఉప ముఖ్యమంత్రి పవన్**

ఢిల్లీ: పోలీసులను వారి పని వారిని చేసుకోనిద్దామని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఢిల్లీలో మంగళవారం కేంద్రమంత్రులను కలిసిన అనంతరం మీడియాతో పవన్ మాట్లాడారు. సోషల్ మీడియాలో మమ్మల్ని ఇబ్బంది పెట్టిన వారిని ఎందుకు పట్టుకోవట్లేదని మీడియా అడుగుతోంది. వారిని పట్టుకోవడంలో తటపటాయింపు ఎందుకని ప్రశ్నిస్తున్నారు.

పోలీసులను వారి పనులను చేసుకోనివ్వండి.. నా పని నేను చేస్తా. హోం శాఖ, శాంతి భద్రతలు నా పరిధిలో లేవు. నేనేం మాట్లాడినా బాధ్యతగా మాట్లాడాలి. మీడియా నన్ను అడిగిన ప్రశ్నలను సీఎం దృష్టికి తీసుకెళ్తాను. సమోసాల కోసమే రూ. 9 కోట్లు ఖర్చుపెట్టిన గత ప్రభుత్వంలో అసలు బాధ్యత లేదు.



పారదర్శక లేదు. జవాబుదారీతనం అసలే లేదని పవన్ విమర్శించారు.

ప్రతి ఒక్కరికీ రక్షిత మంచినీరు ఇవ్వాలనేది ప్రధాని మోదీ లక్ష్యమని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ బడ్జెట్ పెంచాలని, కాలవ్యవధి కూడా పెంచాలని కోరాను. గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ నిధులను వాడలేదు. మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం వల్ల కేంద్రం ఇచ్చిన నిధులను వినియోగించలేదు. క్షేత్రస్థాయి పర్యటనలో నీటి సమస్యలకు సంబంధించిన పలు అంశాల తన దృష్టికి వచ్చినట్లు చెప్పారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల ఫలాలను ఇప్పుడు అనుభవించాల్సి వస్తోంది. రాష్ట్రంలో పైప్ లైన్లు వేయడంలో డిజైనింగ్ లోపాలు చాలా ఉన్నాయి. ఓవర్ హెడ్ ట్యాంకులు ఉన్నాయి. ఉపరితల జలవనరులు ఉన్నాయి. కానీ డిజైనింగ్ లోపాల కారణంగా నీరు అందరికీ అందడం లేదు. రూరల్ వాటర్ సప్లై శాఖ కూడా కొంత బాధ్యత వహించాలి.

చైతన్యరథం

# రాజ్యాంగంతోనే సామాజిక న్యాయం



- స్వేచ్ఛావాయువులు అందించిన దార్శనికుడు అంబేద్కర్
- ప్రజాస్వామ్య స్ఫూర్తి, మనుగడ రాజ్యాంగ ఫలమే
- రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో వక్తల ఉద్ఘాటన
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో పాల్గొన్న నాయకులు

మంగళగిరి(చైతన్యరథం): భారత రాజ్యాంగంతోనే సామాజిక న్యాయం సాధ్యమవు తుందని టీడీపీ నాయకులు ఉద్ఘాటించారు. టీడీపీ కేంద్ర కార్యాల యంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, జాతిపిత మహాత్మాగాంధీ, నందమూరి తారకరామారావు చిత్రపటాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించిన రోజు.. ప్రతిఏటా ఈ రోజును మనం రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుం టున్నామని గుర్తు చేశారు. మన రాజ్యాంగాన్ని మనం గౌరవించుకునే అవకాశం రావడం గర్వ కారణంగా ఉంది.. ప్రపంచంలోనే గొప్ప లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగం ఉండడం మరో గర్వకారణమన్నా రు. భారత రాజ్యాంగం ఆమోదం పొంది నేటికీ 75 ఏళ్లు పూర్తి అయింది.. ఎందరో మేధావుల కృషితో సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా భారతావనిని నిలబెట్టేలా రాజ్యాంగాన్ని రూపొందించి భారత ప్రజలకు స్వేచ్ఛా వాయువులను అందించిన మహా నీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్ప తనమేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటంలో రాజ్యాంగం పాత్ర కీలకమ ని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రేరణతో 2015 నుంచి ఏటా రాజ్యాంగ దినోత్స వం నిర్వహిస్తున్నామని చెప్పారు. దార్శనికుల త్యాగాలు, శ్రమ ఫలితంగా రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య,దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ విజయ్‌కుమార్, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.





# భూ సమస్యలపై వెల్లువెత్తిన ఫిర్యాదులు

- ప్రజావినతుల కార్యక్రమానికి తరలివచ్చిన బాధితులు
- అర్జీలు స్వీకరించిన నెట్టెం రఘురాం, పి.వి.జి.కుమార్
- సమస్యల పరిష్కారానికి అధికారులకు సూచనలు

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాల యంలో నేడు నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మాజీ మంత్రి నెట్టెం రఘురాం, కొప్పు ల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి.వి.జి.కుమార్ అర్జీ దారుల నుంచి వినతులు స్వీకరించారు. అర్జీదారుల సమస్యల పై వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

- తమ కుటుంబం కాకుమాను మండలం తెలగా యపాలెం నుంచి బతుకుదెరువు కోసం బాపట్ల వెళితే మల్లంపాటి నాగేశ్వరరావు అనే వ్యక్తి తమ భూమికి దొంగ పత్రాలు సృష్టించి కబ్జా చేశాడని తమ భూమి ని విడిపించి తనకు న్యాయం చేయాలని బాపట్లకు చెందిన చామర్తి స్వామి నేతలకు విజ్ఞప్తి చేశాడు.

- తాను టీడీపీ సానుభూతి పరుడిననే కారణంతో స్థానిక వైసీపీ నాయకులు తనపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం గంపలగూడెం గ్రామానికి చెందిన మరీదు నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు మార్గంలో తన పురుగుమందుల షాపును సీజ్ చేయించి తన జీవనాధారంపై దెబ్బకొట్టారని... తనకు న్యాయం చేసి సీజ్ చేసిన షాపును తెరిపించాలని వేడుకున్నాడు.

- తాము వ్యాపారం కోసం ప్రకాశం జిల్లా చంద్ర శేఖరపురం మండలం పెద గోగులపల్లె గ్రామం నుంచి నందిగామకు వెళ్లగా తమ భూమిని మాదాల శ్రావణి అనే మహిళ తన పేరుమీదకు మార్చుకుందని ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన చిన్న అంకయ్య ఫిర్యాదు చేశారు. దీనికి సహకరించిన అధికారులు, భూమిని కొట్టేసేందుకు అక్రమంగా ఎక్కించుకున్న మహిళపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



- తనకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చినా అధికారులు తమ భూమికి పట్టా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని కడప జిల్లా సిద్ధవటం వెంకటాయపల్లె గ్రామానికి చెందిన జ్యోతి దానమ్మ ఫిర్యాదు చేసింది. దయచేసి తాము సాగుచేసుకుంటున్న భూమికి పట్టా ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

- తనకు గత టీడీపీ ప్రభుత్వంలో ఒంటరి మహిళ పింఛన్ వచ్చేదని తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం తన పింఛన్‌ను తొలగించిందని గుంటూరు జిల్లా తాడే పల్లి మహానాడుకు చెందిన గద్దెకొప్పులు కుమారి అనే మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. తనకు ఎటువంటి ఆధారం లేదని.. తనకు గతంలో వస్తున్న ఒంటరి మహిళా పింఛన్ ను ఇచ్చి ఆదుకోవాలని వేడుకుంది.

- పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఉప్పు తోళ్ల నాగేశ్వరరావు సమస్య ను వివరిస్తూ తమ స్వగ్రామమైన ముటుకూరులో తమకు తాతల నుంచి వారసత్వంగా వచ్చిన భూమిని చల్లా రాఘవులు అనే వ్యక్తి అక్రమంగా ఇతరులకు అమ్మాడని అతనిపై చర్యలు తీసుకుని తన భూమి తన కు దక్కేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

- తనకు వారసత్వంగా వచ్చిన భూమి, తన స్వాధీ నంలో ఉన్న భూమికి అన్ని డాక్యుమెంట్లు ఉన్నా అధి కారులు ఆన్‌లైన్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని ప్రకాశం జిల్లా కంభం మండలం తురిమెళ్ల గ్రామానికి చెందిన చాపా గాలిరెడ్డి ఫిర్యాదు చేశారు. దయచేసి తన భూమిని తన పేరుపై ఆన్‌లైన్ చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

- తనకు పిత్రార్జితంగా సంక్రమించిన పొలాన్ని హనుమంతు అనే వ్యక్తి కొట్టేసేందుకు యత్నిస్తున్నా డని కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గానికి చెందిన బోయ కాశీనాథ్ ఫిర్యాదు చేశాడు. అతని చర్యలకు అధికారులు అడ్డుకట్ట వేసి తన భూమిని తనకు దక్కేలా చూడాలని విజ్ఞప్తి చేశాడు.



# 6నుంచి కృష్ణవేణి సంగీత నీరాజనం

- తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మూడు రోజులపాటు కార్యక్రమం
- సీఎం చంద్రబాబును ఆహ్వానించిన మంత్రి కందుల



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, కేంద్ర పర్యాటక శాఖ అధికారులు మంగళవారం సచివాలయం మొదటి బ్లాక్‌లోని సీఎం చాంబర్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో డిసెంబర్ 6,7,8 తేదీల్లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ, సంగీత నాటక అకాడమీ, ఏపీ సాంస్కృతిక, పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. రాష్ట్ర చరిత్ర, సంగీతం, సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా ఆంధ్రుల సాంస్కృతిక వైభవం, వారసత్వం, సంప్రదాయాలతో పాటు రాష్ట్రంలో ప్రఖ్యాతి పొందిన వంటకాలు, హస్త కళలు, చేనేత వస్త్రాలు, ప్రాచుర్యంలో లేని ప్రాంతాలకు ప్రచారం కల్పించనున్నట్లు చెప్పారు. కర్ణాటక సంగీత ప్రదర్శనలతో పాటు పలురకాల ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిఏటా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పేలా నిర్వహిస్తోన్న కృష్ణవేణి సంగీత నీరాజన కార్యక్రమంపై చర్చతో పాటు రాష్ట్ర పర్యాట కాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఎకో, టెంపుల్, క్రూయిజ్, అడ్వెంచర్, రీజినల్, వెల్‌నెస్ టూరిజం, సర్క్యూట్‌ల ఏర్పాటుపై చర్చ జరిగింది. సావధానంగా విన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సంబంధిత అంశాలపై సానుకూలంగా స్పందించారు.

## ఏపీ సహా 4 రాష్ట్రాల్లో..

# రాజ్యసభ ఉపఎన్నికలకు షెడ్యూల్

- రాష్ట్రంలో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ
- మరో మూడు రాష్ట్రాల్లో మూడు ఖాళీలు
- మొత్తం 6 రాజ్యసభ ఖాళీలకు డిసెంబరు 20న పోలింగ్
- అదే రోజున ఓట్ల లెక్కింపు

ఢిల్లీ: ఏపీ సహా నాలుగు రాష్ట్రాల్లో 6 రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏపీ, ఒడిశా, బెంగాల్, హర్యానా రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాలకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం విడుదల చేసింది. రాజ్యసభ ఉప ఎన్నికలకు డిసెంబరు 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నామినేషన్ల స్వీకరణకు తుది గడువు డిసెంబరు 10. డిసెంబరు 11న నామినేషన్ల పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబరు 13 తుది గడువు అని షెడ్యూల్‌లో పేర్కొన్నారు.

డిసెంబరు 20వ తేదీన ఉప ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరగనుండగా, అదే రోజున ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఏపీలో ఖాళీగా ఉన్న 3 రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. వైసీపీ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలు చేయడంతో రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డాయి.

### మూడు స్థానాలు కూటమికే..

ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. ఇటీవలి ఎన్నికల్లో 164 సీట్లలో ఎన్డీయే కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. ఒక్క రాజ్యసభ అభ్యర్థి విజయం సాధించాలంటే కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ప్రస్తుతం వైసీపీ సంఖ్యాబలం 11 మాత్రమే. దీంతో ఆ పార్టీ రాజ్యసభ బరిలో నిలిచేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. ప్రస్తుతం ఉప ఎన్నిక జరగనున్న 3 స్థానాలను కూటమి కైవసం చేసుకోవడం ఖాయమే.

2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక 2020, 2022, 2024 ఫిబ్రవరిల్లో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కలిపి మొత్తం 11 స్థానాలను దక్కించుకుంది. అయితే ఇటీవలి సాధారణ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాభవం పాలైన తరువాత, తదనంతర పరిణామాల్లో ఆ పార్టీ తరఫున రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురు సభ్యులు రాజీనామా చేశారు. ఇప్పుడు ఆ మూడు స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రస్తుతం రాజ్యసభలో టీడీపీకి ప్రాతినిధ్యం లేదు. ఆ పార్టీ నుంచి ఒక్క సభ్యుడు కూడా లేరు. తాజా ఉప ఎన్నికల తర్వాత టీడీపీ సభ్యులు రాజ్యసభలో అడుగు పెట్టనున్నారు.

## ఆయుర్వేద వైద్యంపై

# కోటి మందికి అవగాహన

- ప్రజలను చైతన్యవంతం చేసేలా కార్యక్రమాలు
- ఆయుష్ శాఖ కమిషనర్ మంజుల హిమాన్‌మణి

విజయవాడ(చైతన్యరథం): నేటి నుండి దేశ్ కా ప్రకృతి పరిరక్షణ అభియాన్ పై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు, ఆరోగ్య శిబిరాలు, వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఆయుష్ శాఖ కమిషనర్ మంజుల డి హిమాన్‌మణి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ్ కా ప్రకృతి పరిరక్షణ అభియాన్ కార్యక్రమాలు మంగళవారం నుంచి డిసెంబర్ 25 వరకు జరుగుతాయని వివరించారు. నెలరోజుల ఈ ప్రచారం ద్వారా రాష్ట్రంలో కోటి మందికి పైగా ప్రకృతి వైద్యంపై అవగాహన కల్పించా లన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నా మని తెలిపారు. ఈ ప్రచారంలో ఆయుర్వేద కళాశాలలు, విశ్వవిద్యాల యాల నుంచి విద్యార్థులు, అధ్యా పకులు, వైద్యాధికారులు, ఆయుర్వేద అభ్యాసకులు ప్రకృతి వైద్యంపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పిస్తారని వివరించారు. ప్రతిఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన కల్పించడంపై దృష్టి సారిస్తామన్నారు. ఇందుకోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే పాఠశాలలు, కళాశాలలు, కమ్యూనిటీ సెంటర్లలో వర్క్ షాపులు, సెమినార్లు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తామని పేర్కొన్నారు. భారతీయ సంప్రదాయ వైద్య విధానాన్ని ప్రోత్సహించాలన్న నిబద్ధతతో ఈ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ న్నారు. దేశ్ కా ప్రకృతి పరిరక్షణ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతిఒక్కరి సహకారం అవసరమని కోరారు. ప్రకృతిని అర్థం చేసుకుని దాని ఆధారంగా జీవనశైలిని మార్చుకుంటే వ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చని వివరించారు. ప్రతి ఒక్కరూ దేశ్ కా ప్రకృతి పరిరక్షణ అభియాన్ ప్రచారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఆదానీప్రదేశ్‌గా మార్చారు

- బట్టబయలైన ఆదానీతో అవినీతి బంధం
- ప్రజలపై లక్ష కోట్ల భారం మోపేందుకు యత్నం
- విద్యుత్‌కే రూ.1750 ముడుపులు తీసుకుంటే.. ఐదేళ్లలో ఒప్పందాలకు ఎంత వెనకేసుకున్నారు?
- కూటమి ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలి
- టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్



మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి ఏపీని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చేశా రని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం. దారునాయక్ ధ్వజమెత్తారు. ఒకరి అవి నీతి.. మరొకరి అత్యాశ కలిసి ప్రజలపై వేల కోట్ల భారం మోపారని మండిపడ్డారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల కోసం ఆదానీ గ్రూప్ జగన్‌కు సమర్పించిన ముడుపులు రూ.1750కోట్లు అని అమెరి కా నిగ్గు తేల్చింది.. గత ఐదేళ్లలో ఆదానీతో జగన్‌రెడ్డి ఇంకెన్ని ఒప్పందాలు చేసుకుని ఉంటారు? వాటికి ఇంకెంత లంచం ముట్టి ఉంటుంది? అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని ఆదానీకి బ్లాంక్ చెక్కులాగా జగన్ రాసి చ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆదానీప్రదేశ్‌గా మార్చేశారని ధ్వజమెత్తారు. ఆదానీ, జగన్ లంచాల బాగోతంపై అంతర్జాతీయ స్థాయి లో చర్చ జరుగుతోందని, దేశం, రాష్ట్రం ప్రతిష్ట దిగజార్చారన్నారు. ఆదానీ దేశం పరువు తీస్తే.. జగన్ రాష్ట్రం పరువు తీశా రని మండిపడ్డారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందంతో జగన్‌కు రూ.1,750 కోట్ల లంచం వస్తే.. రాష్ట్ర ప్రజలపై మాత్రం సర్దుబాటు చార్జీల పేరుతో రూ.17 వేల కోట్ల భారం పడిందని, ఈ ఒప్పందం చేసు కున్నప్పుడు జగన్‌కు రాష్ట్ర ప్రయోజనాలు గుర్తు రాలేదా? అని ప్రశ్నించారు. ఇదే ఆదానీ గుజరాత్‌లో యూనిట్ విద్యుత్ రూ.1.99 చొప్పున ఇచ్చేలా అగ్రిమెంట్ చేసుకుంటే.. ఏపీతో మాత్రం రూ.2.49కి ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు.. ఈ లెక్కన 25 ఏళ్ల ఒప్పందంతో ప్రజలపై పడే భారం రూ.లక్ష కోట్లుపైనే ఉంటుందని తెలిపారు. లంచం కోసం డిస్కంలను, ఏపీ ప్రజలను తాకట్టు పెట్టేందుకు సిద్ధపడిన జగన్‌కు విశ్వస నీయత ఎక్కడుందని మండిపడ్డారు. గంగవరం పోర్టుకు సంబం ధించి రూ.9 వేల కోట్ల విలువజేసే ప్రభుత్వ పది శాతం వాటాను కేవలం రూ.640 కోట్లకు ఆదానీకి కట్టబెట్టారు.. కృష్ణపట్నం పోర్టును బెదిరించి ఇప్పించా రు. రాష్ట్రం మొత్తం బొగ్గు సరఫరా చేసే కాంట్రాక్టు, బీచ్ శాండ్ మైనింగ్, విశాఖలో సబ్‌మెరైన్ కాంట్రాక్టులనూ వారికే కట్ట బెట్టారు అని ధ్వజమెత్తారు.

## భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య దేశాలకు దిక్సూచి

**ఐపీఆర్ అదనపు సంచాలకురాలు స్వర్ణలత**

విజయవాడ(చైతన్యరథం): మన రాజ్యాంగం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజా స్వామ్య, సమానత్వ, సౌభ్రాతృత్వాలకు ప్రతీక అని సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకురాలు ఎల్.స్వర్ణలత అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం భారతదేశంలో అమల్లో ఉండి నేటికీ 75 సంవత్సరాలు అయిన సందర్భంగా సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో మంగళవారం ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ చారిత్రాత్మక ఘటనలో ఉద్యోగులుగా మనం ఇందులో భాగ స్వామ్యం కావడం మనందరికీ గర్వకారణమన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటంలో రాజ్యాంగందే కీలక పాత్ర అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ బి. పూర్ణచంద్రరావు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎం.భాస్కర నారాయణ, వెంకట్రాజ్ గౌడ్, జీవీ ప్రసాద్, అకౌంట్స్ ఆఫీసర్ జి.రమణయ్య, అధికారులు పాల్గొన్నారు.

# అందుబాటులో మెగా డీఎస్సీ సిలబస్

**అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు**

**పాఠశాల విద్య డైరెక్టర్ విజయరామరాజు**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ప్రభు త్వం మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియా మకాలు చేయాలని సంకల్పిం చింది. త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో ఉపాధ్యా య ఉద్యోగ అభ్యర్థుల సౌలభ్యం కోసం నోటిఫికేషన్ విడుదలయ్యే లోగా పరీక్షలకు సిద్ధం మయ్యేందుకు వీలు కల్పిస్తూ మెగా డీఎస్సీ సిలబస్ బుధ వారం ఉదయం 11 గంటల నుంచి ఏపీడీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతున్నట్లు పాఠశాల విద్య డైరెక్టర్ వి.విజయ్‌రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు మెగా డీఎస్సీ సిల బస్‌ను https://apdsc2024.apcfss.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవ చ్చని సూచించారు.

# దేశానికి దశాదిశా చూపిన ప్రపంచ నేత అంబేద్కర్

- జీసీసీని ప్రక్షాళన చేస్తా... కాఫీ కొనుగోలుపై దృష్టి సారించండి
- రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



అరకు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వేలి నియోజకవర్గ కేంద్రంలో డివిజన్ స్థాయి జీసీసీ సమావేశంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ నివాళి అర్పించారు ఈ సందర్భంగా జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... నూతన సమాజానికి జాతి పునర్జీవనానికి భారత రాజ్యాంగ పీఠిక పునాది లాంటిదని 1949 నవంబర్ 26 మన రాజ్యాంగం తుది రూపుదిద్దుకొని అమలుకి సిద్ధమైందని 1956 జనవరి 26 నుండి పూర్తిస్థాయిలో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని గొప్ప ప్రజాస్వామ్యం దేశం భారత దేశం అని భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం భారతదేశం అని దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల వారికీ అనేక రిజర్వేషన్ కల్పించిన ఘనత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని రాజ్యాంగంలో ఉన్న హక్కులు చట్టాలు అమలుకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని అన్నారు అనంతరం జీసీసీ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... జీసీసీ బలోపేతానికి ప్రతి ఒకలు కృషి చెయ్యాలని కాఫీ కొనుగోలు 1500 నుండి 2000 మెట్రిక్ టన్నులు కొనే లక్ష్యంగా పని చెయ్యాలని జీసీసీ ద్వారా కాఫీ రైతులు లాభదాయకంగా ఉండాలని జీసీసీపై రైతుల్లో నమ్మకం కలిగించాలని జీసీసీని నిలబెట్టే విధంగా ఉద్యోగుల పనితీరు ఉండాలని వ్యక్తి కంటే జీసీసీ వ్యవస్థే ముఖ్యం అని జీసీసీని ప్రక్షాళన చేస్తానని ప్రక్షాళన చేసినప్పుడే నూతన మార్పులు జరుగుతాయాని జీసీసీ పెట్రోల్ బంకులు నష్టాల్లో లేకుండా చూడాలని గ్యాస్ కనక్షన్లు పెంచాలని జీసీసీ సంస్థ అన్ని సంస్థలు కన్నా మెరుగ్గా ఉండేలాగా అందరు కృషి చెయ్యాలని జీసీసీ చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ (కాఫీ) ఉమాదేవి, కాఫీ మేనేజర్ శ్రీనివాస్‌రావు. విశ్వనాథ్ కాఫీ జీసీసీ, జీసీసీ పాడేరు డూప్ప సింహాచలం, చింతపల్లి దేవరాజు, మేనేజర్స్, డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి భారీ వర్ష సూచన

- రాగాల 5 రోజుల్లో రాయలసీమ, దక్షిణకోస్తా, ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం
- అన్ని పోర్టుల్లో ఒకటో నంబరు ప్రమాద హెచ్చరికలు జారీ

విశాఖ: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారింది. గంటకు 12 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయవ్య దిశగా పయనిస్తోంది. ట్రింకోమలికి ఆగ్నేయంగా 310 కిలోమీటర్ల దూరంలో, చెన్నైకు 800 కిలోమీటర్ల దూరంలో తీవ్ర వాయుగుండం కేంద్రీకృతమై ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఇది.. ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ బలపడి రేపటికి తుపానుగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. రెండ్రోజుల్లో శ్రీలంక తీరాన్ని తాకుతూ తమిళనాడు వైపు ప్రయాణించే అవకాశం ఉందన్నారు. ఈ ప్రభావంతో 5 రోజుల్లో రాయలసీమ, దక్షిణ కోస్తా, ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. రానున్న 24 గంటల్లో నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో, రానున్న 48 గంటల్లో అన్నమయ్య, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో, ఈనెల 30 నుంచి ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 45 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పోర్టుల్లో అధికారులు ఒకటో నంబరు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు.



# ధాన్యం సేకరణ లక్ష్యం పెంచుతాం

- రైతులు నచ్చిన మిల్లులో విక్రయించొచ్చు
- 48 గంటల్లోనే ఖాతాల్లో నగదు జమ



విజయనగరం (చైతన్యరథం): ధాన్యం సేకరణ లక్ష్యాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటామని మంత్రి కొండపల్లిశ్రీనివాస్ అన్నారు. సోమవారం గజపతినగరం ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లాకు 3.25లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించినప్పటికీ అవసరమైతే లక్ష్యాన్ని పెంచాలని అధికారులకు సూచించారు. రైతులు తాము పండించిన పంటను నేరుగా నచ్చిన మిల్లుకు తీసుకువెళ్లి విక్రయించుకోవాలన్నారు. విక్రయించిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేస్తామన్నారు. అవసరమైన గన్నీలను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేతు మాదవన్, పౌరసరఫరాలజిల్లా మేనేజర్ మీనాకుమారి, జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారవు తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో అనర్హులుంటే పింఛన్ తొలిగిస్తామని మంత్రి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పెదవేమలి గ్రామంలో రూ.23.50 లక్షలతో నాలుగు పనులకు, లక్కిదాం గ్రామంలో రూ.59.5 లక్షలతో 12 రకాల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ అర్హులకు తప్పకుండా పింఛన్ అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. మూడు నెలలకు ఒకేసారి పింఛన్ తీసుకునే అవకాశం కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. 90 శాతం రాయితీతో గోశాలలను మంజూరు చేస్తున్నామన్నారు. తాటిపూడి రిజర్వాయర్ నుంచి గ్రామాలకు తాగునీరు సరఫరా చేస్తామన్నారు. దురదృష్టవశాత్తు భర్త చనిపోతే ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీవివాస్, తహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి, ఎంపీడీవో రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# హక్కులు కల్పిస్తే వ్యవసాయం చేసుకుంటాం



పాలకొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పడాల భూదేవిని వీరఘట్టం మండలం గదబవలస పంచాయతీ సవర గదబవలస గ్రామంలోని గిరిజనులు సీతంపేట క్యాంప్ కార్యాలయంలో మంగళవారం కలసి వినతిపత్రం అందజేశారు. సవర గదభవలస గ్రామంలో సుమారు 60 కుటుంబాలు 22 ఏళ్లుగా అక్కడ పోడు వ్యవసాయం చేస్తూ, చిన్నపాకలు వేసుకుని జీవనం సాగిస్తున్నామని, తాము వ్యవసాయం చేసే భూములకు, మా నివాస స్థలాలకు హక్కులను అటవీహక్కుల చట్టం ద్వారా కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.నాగరాజు, కూర్మారావు, అంబ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో మెరిసిపోతున్న పల్లెలు

- రూ.35 లక్షలతో ఊరంతా సీసీ రోడ్లు
- కూటమి ప్రభుత్వం చొరవతో గ్రామానికి కొత్త కళ



పలాస (చైతన్యరథం): మొత్తం 500 ఓట్లు ఉన్న గ్రామానికి రూ.35 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఊరు మొత్తం సిమెంట్ రహదారులు నిర్మించారు. ఆ ఊరి పేరు రాజగోపాలపురం. పలాస మండలంలో ఉంది. దీంతో మట్టిరోడ్లులేని గ్రామంగా ఆఊరు మారిపోయింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల మరమ్మతులపై దృష్టి పెట్టింది. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా రాజగోపాలపురం గ్రామానికి రూ.35 లక్షలు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు వచ్చేలా కృషి చేశారు. రహదారుల నిర్మాణానికి అక్టోబరు 20వ తేదీన భూమిపూజ చేశారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా సమావేశమై ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా గడువుకు ముందే పనులు చేయాలని తీర్మానించారు. కాలువలు, రోడ్ల నిర్మాణానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించారు. స్థానిక యువకులు, టీడీపీ, వైసీపీ నాయకులు ఏకమై గ్రామాభివృద్ధికి చర్యలు చేపట్టారు. వెయ్యి మీటర్ల రహదారి పనుల పూర్తికి మూడు నెలలు గడువు ఉండగా.. 20 రోజుల్లోనే పూర్తి చేశారు. ప్రస్తుతం రాజగోపాలపురంలో ఏ కాలనీకి వెళ్లినా సీసీ రోడ్లు దర్శనమిస్తున్నాయి. వారం క్రితం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అభివృద్ధి పనులను పరిశీలించేందుకు గ్రామానికి వచ్చి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా ఏం కావాలని అడిగారు. కాలువలు, అమ్మవారి ఆలయం వరకు రోడ్డు కావాలని గ్రామస్థులు కోరడంతో తక్షణం రూ.20 లక్షలతో అంచనాలు వేయాలని పంచాయతీరాజ్ డీఈఈ రవికుమార్‌ను ఆదేశించారు.

# ఆర్టీసీని బలోపేతం చేస్తాం : సీయ్యారి దొన్నుదొర

విజయనగరం (చైతన్యరథం): ఆర్టీసీని మరింతగా బలోపేతం చేసి ప్రజా రవాణాను, ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తామని ఆర్టీసీ జోనల్ చైర్మన్ సీయ్యారి దొన్నుదొర అన్నారు. సోమవారం ఉదయం ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం వద్ద ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, జోనల్ చైర్మన్‌తో ప్రమాణం చేయించారు. అనంతరం దొన్నుదొర మాట్లాడుతూ... ప్రయాణికులకు రక్షణ కల్పించి, ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణం చేసేందుకు వీలుగా చర్యలు తీసుకుంటామన్నారు. విజయనగరం నుంచి అరకు మీదుగా పాడేరుకు బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ ప్రాంతం నుంచి పర్యాటకులు, ఉద్యోగులు అరకు, పాడేరు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఈ బస్సు వల్ల ప్రయాణం సులభతరం అవుతుందన్నారు. ఆర్టీసీలో నష్టాలు తగ్గించేందుకు సంస్థ ఉద్యోగుల సహకారం తీసుకుంటామన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. తనకి ఈ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు.







విశాఖపట్నం నుండి కొచ్చిన్ (అంబి) వరకు ప్రత్యేక విమాన సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు వినతి పత్రం అందజేశారు. అయ్యప్ప స్వామి దీక్ష విరమించుకునే సమయం... నవంబర్ చివరిని నుండి జనవరి చివరి వరకు, శబరిమల వెళ్లే భక్తులకు ఈ ప్రత్యేక విమాన సదుపాయాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎంపీ అప్పలనాయుడు అభిప్రాయపడ్డారు.

# జీవీఎంసీ మున్సిపల్ కమిషనర్ నివాసంపై ఏసీబీ దాడి

ఆదాయానికి మించి అక్రమ ఆస్తులు కలిగి ఉన్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ -2) కమిషనర్ పి.సింహాచలం నివాసంపై ఏసీబీ అధికారులు దాడి చేశారు. మధురవాడలో మిథిలాపురి కాలనీలోని ఆయన నివాసంలో మంగళవారం తెల్లవారుజామున నుంచి సోదాలు చేపట్టారు. అదే సమయంలో జోన్- 2 కార్యాలయంతోపాటు హైదరాబాద్, శ్రీకాకుళంలోని ఆయన బంధువుల నివాసాలపై ఏసీబీ అధికారులు ఏక కాలంలో సోదాలు నిర్వహించారు.

# నేరాల్లో జగన్‌ది అంతర్జాతీయ స్థాయి : నిమ్మల

పాలకొల్లు (చైతన్యరథం): అవినీతి సామ్రాజ్యాన్ని ఆంధ్రా నుంచి అమెరికా వరకు విస్తరింపజేసి నేరాల్లో మాజీ సీఎం జగన్ అంతర్జాతీయ స్థాయి ఖ్యాతిని పొందారని మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. ఆయన కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ అంగరతో కలిసి 13మందికి రూ.10.65 లక్షల విలువ చేసే సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ హయాంలో సీఎం సహాయనిధి నుంచి వైద్య ఖర్చులు రద్దు చేశారని తెలిపారు. ఆయన చేసిన పాపాలన్నీ ప్రజలకు శాపాలుగా పరిణమించాయన్నారు. అనంతరం ఆయన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో డయాలసిస్ కేంద్రం పనులను పరిశీలించారు.



# భద్రాద్రికి పాదయాత్ర చేపట్టిన టీడీపీ నేత

రాజానగరం (చైతన్యరథం): చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు నుంచి సత్యశీలుడుగా బయటకు వచ్చి సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తే కాలినడకన భద్రాచలం వచ్చి రాములోరికి మొక్కు చెల్లించుకుంటానంటూ విశాఖ 69వ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి చేపట్టిన పాద యాత్ర సోమవారం రాజానగరం చేరుకుంది. స్థానికులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి రాక్షస పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టు చేశారని, అప్పుడు భద్రాద్రి రామయ్య వద్దకు పాద యాత్రగా వస్తానని మొక్కుకు న్నానని, దీనిలో భాగంగా ఈ నెల 20న విశాఖపట్నంలోని తుంగలం రామాలయం నుంచి పాదయాత్ర ప్రారంభించానని చెప్పారు. విశాఖ నుంచి భద్రా చలం సుమారు 420 కిలోమీటర్ల మేర ఈ పాద యాత్ర చేపట్టి భద్రాద్రి రామయ్యకు మొక్కు తీర్చుకుంటానన్నారు. దారిపొడవునా టీడీపీ నా యకులు, కార్యకర్తలు ఎదురేగి స్వాగతం పలక డం తనకు మర్చిపోలేని అనుభూతినిస్తుంద న్నారు. కాగా రాజానగరంలో ఆయనకు స్వాగ తం పలికిన వారిలో మునసా అప్పారావు, ము ప్పిడి నాగేశ్వరరావు, యలమంచిలి వీరబాబు, పితాని సత్యనారాయణ, సీలపాల ముత్యాలు, దొమ్మేటి అప్పారావు తదితరులున్నారు.



# ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యం : ఎం.వీ ప్రణవ్ గోపాల్

విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్డీఏ) అభివృద్ధికి తగిన ప్రణాళికతో ప్రభుత్వ సహకారంతో ముందుకు వెళ్తానని సంస్థ చైర్మన్ ప్రణవ్ గోపాల్ అన్నారు.సోమవారం విశాఖలోని వీఎంఆర్డీఏ భవనంలో ప్రజాప్రతినిధులు, నేతల సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... టీ.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీకి సేవలందించినందుకు తనను పార్టీ గుర్తించిందన్నారు. విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల పరిధి కలిగిన విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్డీఏ) భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వ ప్రాధాన్యాలకు అనుగుణంగా పనిచేస్తానని వీఎంఆర్డీఏ నూతన చైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్ పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ముందుకువెళ్తానన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై దృష్టిసారించి అన్యాయం జరిగిన బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వీఎంఆర్డీఏలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ లోపభూయిష్టంగా ఉంది. ఇక నుంచి ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నాతోపాటు సంబంధిత విభాగాల అధికారులుంటారు. ప్రజా దర్బారు పేరుతో అమరావతిలో సీఎం నేరుగా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో దీనికి అంతే ప్రాధాన్యం ఇచ్చి గడువులోగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనకాపల్లి, విజయనగరం, నెల్లిమర్ల, భోగాపురం ప్రాంతాలను విశాఖతో అనుసంధానం చేసేలా ఒక రింగు రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు నగర పర్యటనలో చెప్పారు. సీఎం సూచనను ప్రాధాన్యంగా తీసుకొని ప్రత్యేక దృష్టిసారిస్తా. దీని కోసం సంబంధిత విభాగాలతో సమావేశమై ఏవిధంగా చేయాలి, ఎన్ని కిలోమీటర్లు వస్తుంది, ఏవిధంగా చేపట్టాలి. ప్రభుత్వ సహకారం ఎలా ఉండాలనే అంశాలపై కసరత్తు చేయిస్తానన్నారు.

ఉద్యానవనాల్లో గ్రంథాలయాలు: గత ప్రభుత్వంలో కొన్ని ఉద్యానవనాలు డ్రగ్స్ కేంద్రాలుగా తయారయ్యాయి. ఇకపై ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు తావులేకుండా గట్టి భద్రత ఏర్పాటు చేస్తాం. వీఎంఆర్డీఏకు అయిదు చోట్ల ఉద్యానవనాలున్నాయి. ప్రస్తుతం ఉద్యోగావకాశాలకు సిద్ధమయ్యే యువత అధికంగా ఉన్నారు. వారి అవసరార్థం పార్కుల్లో గ్రంథాలయాల ఏర్పాటుపై ఆలోచన చేస్తున్నామని తెలిపారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్, గణబాబు, వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, బండారు సత్యనారాయణ మూర్తి, అదితి గజపతిరాజు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రాజ్యాంగ స్ఫూర్తిని వ్యాప్తి చేయాలి

కాకినాడ (చైతన్యరథం): రాజ్యాంగ స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత మైన విజయాలు సాధించాలని పాఠశాల విద్య జోన్-2 ఆర్జేడీ జి.నాగమణి తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కాకినాడ మహా త్మ గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సోమవారం కాకినాడ జోన్-2 పరిధిలో గల 7జిల్లాలపాఠశాలల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం, రాజ్యాంగం కోసం పరుగు, డిబేట్, దేశభక్తి గేయాల పోటీలను నిర్వహించారు. మొత్తం 105 మంది విద్యార్థులు పాల్గొనగా బహుమతి ప్రదానోత్సవంలో ఆర్జేడీ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ విద్యార్థులు భారతరాజ్యాంగ స్ఫూర్తిని వ్యాప్తిచేయాలని సూచించారు. విజేతలకు ప్రతిభాపత్రాలు, బహుమతులను అందజేశారు.

# వైసీపీ నాయకుల్ని నమ్ముకుని కేసుల్లో ఇరుక్కోవద్దు

అమలాపురం (చైతన్యరథం): వైసీపీ అవినీతికి చిరునామాగా నిలుస్తోందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆరోపించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అవినీతి కేసులో త్వరలో జిల్లాకు చెందిన ఓ మాజీ మంత్రి, ఆతని కుమారుడు అరెస్టు అవుతారన్నారు. రామచంద్రపురంలో ముగ్గురు వైసీపీ నాయకులు ఖాళీగా ఉన్నారని, వారి ఉనికి కోసం లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. తనపై నిరాధార ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత పిల్లి సూర్యప్రకాష్‌కు లీగల్ నోటీసులు పంపించానన్నారు. ఆయన ఆధారాలు చూపించలేక పోయారన్నారు. దీనిపై సివిల్, క్రిమినల్ కేసులు పెడతానన్నారు. తాను భూకబ్జాకు పాల్పడ్డానని కొంతమంది రామచంద్రాపురంలో ధర్నా చేశారని, ఆధారాలు ఉంటే కలెక్టర్కు ఫిర్యాదు చేయాలన్నారు. తన ప్రమేయం ఒక్కశాతం ఉన్నట్లు తేలినా దేనికైనా సిద్ధమన్నారు. మహిళలు, వైసీపీ కార్యకర్తలు స్వార్థ రాజకీయాలకు బలవుతున్నారని అన్నారు. అవగాహనలేని నాయకులను నమ్ముకుని కేసుల్లో ఇరుక్కోవద్దని వైసీపీ కార్యకర్తలకు మంత్రి హితవు పలికారు.



# రైతుల పాలిట వాయు 'గండం'

కోనసీమ (చైతన్యరథం): వాతావరణ శాఖ వాయుగుండం ప్రభావంతో వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికలతో వాయుగుండం తమకు గండంలా మారేలా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సార్వా పంట చేతికి అందే సమయంలో వాయుగుండం ప్రభావంతో వాతావరణం ఒక్కసారిగా మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కోసిన చేలను ఒబ్బిడి చేసుకునే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. పండించిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించుకుని రాశులుగా చేసుకుంటున్నారు. మండలంలో 2420 ఎకరాల్లో సార్వా పంట పండించారని, ఇప్పటివరకు 230ఎకరాల్లో రైతులు పంటను ఒబ్బిడి చేసుకున్నారని, 30ఎకరాల్లో వరి పనలపై ఉందని, ఇప్పటివరకు 370క్వింటాళ్ల ధాన్యం మిల్లులకు తరలించినట్టుగా వ్యవసాయాధికారి పి.మృదుల తెలిపారు. వాయుగుండ ప్రభావంతో గాలులు, వర్షాలు వస్తే పంట నేలపాలై అపార నష్టం వాటిల్లే ఆస్కారం ఉందని రైతులు పేర్కొంటున్నారు.

# విద్యాసంస్థలకే నేరుగా ఫీజు రీయంబర్స్‌మెంట్

రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం నేరుగా ఆయా విద్యా సంస్థలకే విడుదల చేస్తుందని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఈ ఏడాదికి సంబంధించి ఫీజు రీయంబర్స్‌మెంట్ మొత్తం త్వరలో మంజూరు చేస్తామని, దశలవారీగా పాత బకాయిలు సైతం విడుదల చేస్తామన్నారు. కొన్ని కళాశాలలు విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీన్ని తీవ్రంగా పరిగణిస్తామన్నారు. బలవంతంగా ఫీజు వసూలుకు పాల్పడడం, ఫీజు చెల్లించలేదని విద్యార్థులను తరగతుల నుంచి బయటకు పంపించేయడం, హాల్ టికెట్లు ఇవ్వకుండా పరీక్షలు, ప్రాక్టికల్స్ రాయనీయకుండా చేయడం వంటివి వద్దన్నారు. అలా చేసే విద్యాలయాలపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.



# షెటిల్ కోర్టును ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు

కొత్తపేట గ్రామం కమ్మిరెడ్డిపాలెంలో అంబేద్కర్ వెల్ఫేర్ ఎస్సీ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షెటిల్ కోర్టును స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, ధరణాల రామకృష్ణ, మిద్దె ఆదినారాయణ,బీర ఇస్సాక్, దేవపాటి వెంకటేశ్వరరావు, గుబ్బల మూర్తి,నల్ల శ్రీను,అంబటి సత్యనారాయణ, స్టీఫెన్ బాబు, జెక్కల అరుణ్ కుమార్,మోర్త మహాలక్ష్మి,మాతే నరసింహమూర్తి, బీర జగపతి మరియు తదితరులు పాల్గొన్నారు.



# సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధించటమే టీడీపీ లక్ష్యం

◆ సంవిధాన్ సదన్ 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్



ఢిల్లీ (చైతన్యరథం): భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం సంవిధాన్ సదన్ (పాత పార్లమెంట్) ప్రాంగణంలోని సెంట్రల్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక వేడుకల్లో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ డిఫెన్స్ చైర్ పర్సన్ రాధమోహన్ సింగ్‌తో పాటు టీడీపీ సహచర ఎంపీలతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాతో సహా లోక్‌సభ, రాజ్యసభ సభ్యులంతా పాల్గొన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనటం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని ఎంపి కేశినేని అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించుకున్న భారత రాజ్యాంగం, ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలకి భారత రాజ్యాంగం దిక్సూచిగా నిలబడిందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ కృషి చేస్తుందని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు.

# పరిశ్రమలకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్

◆ ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన దేగల ప్రభాకర్

◆ ప్రతీ ఇంటిలో ఒక ఎంటర్‌ప్రెన్యూర్ ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తామని వెల్లడి



గుంటూరు (చైతన్యరథం): ప్రతీ ఇంటిలో ఒక ఎంటర్‌ప్రెన్యూర్ ఉండాలనే లక్ష్యంగా పని చేస్తానని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకరరావు అన్నారు. సోమవారం తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవ లప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ... నాకు ఈ భాధ్యత ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను అని అన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా పని చేస్తామన్నారు. దేశంలో పరిశ్రమలకు దిక్సూచిగా ఆంధ్రప్రదేశ్ ఉండేలా నా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ప్రతీ ఇంటిలో ఒక ఎంటర్‌ప్రెన్యూర్ వుండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు విజన్‌కు చేరుకునేలా పనిచేస్తామన్నారు. పదవి అనేది అలంకారం కాదని, ఒక భద్యత అని అన్నారు. ఇప్పటికే 792 సంస్థలకు ఏపీఐడీసీ ద్వారా ఇప్పటికే లోన్ సదుపాయాలు అందించామన్నారు. పరిశ్రమల ద్వారానే నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందన్నారు. ప్రతీ నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. యువగళం పాదయాత్రలో 20 లక్షల ఉద్యోగాలు యువతకు ఇస్తామన్న లోకేష్ హామీని నెరవేర్చడమే తన ముందువున్న లక్ష్యం అన్నారు. ఆర్థిక వృద్ధి సాధించాలన్న, యువతకు ఉద్యోగాలు ఇవ్వాలన్నా రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కీలకమైదని తెలిపారు.సీయం చంద్రబాబు పై ఉన్న నమ్మకంతో రాష్ట్రం వైపు పారిశ్రామిక వేత్తలు చూస్తున్నారని స్పష్టం చేసారు. రాష్ట్రంలో ఇండస్ట్రీయల్ పార్కులు ఏర్పాటు చేసి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామన్నారు.ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు, తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, వీణ వి.రఘునాద్ ప్రభాకర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యం.రామకృష్ణ, వై.యస్. యస్.సురేష్, సిహెచ్.దుర్గ ప్రసాద్, వై.కృష్ణ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం సభ్యత్వ నమోదులో వినుకొండ చరిత్ర

◆ 50 వేలు దాటిన వినుకొండ సభ్యత్వాలు

వినుకొండ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన సభ్యత్వ నమోదులో రికార్డ్ స్థాయి జోరుతో దూసుకుపోతోంది వినుకొండ. ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు నాయకత్వంలో సమన్వయంతో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు సభ్యత్వాల నమోదులో నియోజకవర్గాన్ని టాప్-8లో నిలిపారు. ఈ మేరకు అతిస్వల్ప వ్యవధిలోనే వినుకొండ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు 50 వేలు దాటిన సందర్భంగా వారందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు చీఫ్ విప్ జీవీ. సరిగ్గా గత నెల 26వ తేదీన రాష్ట్రనాయకత్వం ఈ ఏడాది మెంబర్‌షిప్ నమోదు మొదలు పెట్టింది. పార్టీ సభ్యత్వంతో రూ.5 లక్షల ప్రమాద బీమా వంటి వినూత్న సౌకర్యాలతో యువనేత లోకేష్ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో వినుకొండ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది.

ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చీఫ్‌విప్ పదవి కూడా అందుకున్న తరుణంలో సభ్యత్వాల నమోదును పట్టుదలగా తీసుకున్నారు నాయకులు, కార్యకర్తలంతా. వారందరి కృషి ఫలితంగానే అతి తక్కువ సమయంలోనే వినుకొండ 50 వేల సభ్యత్వలను అధిగమించింది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఇలా 50వేలు దాటినవి కేవలం ఎనిమిది అసెంబ్లీ స్థానాలే. రాజంపేట, కుప్పం, కళ్యాణదుర్గం, పాలకొల్లు, మంగళగిరి, కనిగిరి, రైల్వేకోడూరు, వినుకొండ మాత్రమే ఈ ఘనత సాధించాయి.

ఈ నేపథ్యంలోనే నాయకులు, కార్యకర్తలను అభినందించిన ఎమ్మెల్యే అంతా చాలా బాగా పనిచేశారని, ఇకపై లక్ష సభ్యత్వాలను దాటే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. పార్టీనే కుటుంబంగా భావించే ఏకైక రాజకీయపక్షం తెలుగుదేశం మాత్రమేనని, ప్రతికార్యకర్తకు అండగాఉంటామని, భవిష్యత్‌లో అందరికి మంచి అవకాశాలు వస్తాయన్నారు. మెంబర్‌షిప్ డ్రైవ్‌లో భాగంగా 150 రోజుల్లో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, చేసిన సంక్షేమం, పించన్ల పెంపు వంటి మంచి పనులన్నింటి గురించి ప్రజలకు వివరించాలని సూచించారు.

# ప్రతి ఒక్కరూ పార్టీ సభ్యత్వం తీసుకోవాలి : కన్నా నాగారాజు

టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని అధిక శాతం సభ్యత్వాలు తీసుకోవాలని నియోజకవర్గ టీడీపీ యువనాయకుడు కన్నా నాగారాజు సూచించారు. నియోజకవర్గంలోని సత్తెనపల్లి మండలం, గోగులపాడు గ్రామంలో గ్రామ పార్టీ నాయకులతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి సభ్యత్వాలు అందజేసిన ఆయన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులైన ప్రతి కార్యకర్త పార్టీ సభత్వాన్ని తీసుకోవాలన్నారు. రూ.100తో తెలుగుదేశంపార్టీ సభ్యత్వం తీసుకుంటే రూ. 5 లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబ సభ్యులకు విద్యా, ఉద్యోగ, వైద్య సహాయం అందుతుందన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ఘన చరిత్ర తెలుగుదేశంపార్టీదేనన్నారు. సభ్యత్వం తీసుకోండి... టీడీపీ కార్యకర్తను అని ఘనంగా చాటండి అని కన్నా నాగారాజు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం దేశ ప్రజలకు అంబేద్కర్ అందించిన గొప్పవరం

◆ అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): భారత రాజ్యాంగాన్ని దేశ ప్రజలకు అంబేద్కర్ అందించిన గొప్పవరమని ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గుంటూరులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళామాధవి పాల్గొన్నారు. లాడ్జ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవిస్తామని ప్రమాణం చేశారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకూ ర్యాలీని ఎమ్మెల్యే గల్లా మాధవి జెండా ఊపి ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి యస్సీ సెల్ నేతలు మరియు కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం నవంబర్ 26న "సంవిధాన్ దివస్" దేశవ్యాప్తంగా జరుపుకుంటారని, మహనీయుల త్యాగాల ఫలితంగా వచ్చిన స్వతంత్రాన్ని... ప్రజల హక్కులు, సమానత్వం కోసం ఏర్పాటు చేసిన రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని ఎమ్మెల్యే మాధవి అన్నారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను పౌరులంతా గుర్తు చేసుకోవాలని కోరారు. ఈ రోజు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో, సమాజంలోని అన్ని వర్గాల వారు తమ హక్కులను, రాజ్యాంగం ద్వారా ఇచ్చిన అవకాశాలను గుర్తు చేసుకుని, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనన్నారు భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత పెద్ద, సమగ్ర రాజ్యాంగంగా ప్రసిద్ధి చెందిందని, ఇది భారతదేశం లోని ప్రజల హక్కులను, కట్టుబాట్లను, మరియు ప్రభుత్వ విధానాలను ఏర్పరచడానికి అత్యంత కీలకమైన ఆధారమని ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాకోబు, ముత్తినేని రాజేష్,కసుకుర్తి హనుమంతురావు, రావిపాటి సాయి,అబ్దుల్ రహీం,చంద్ర గిరిబాబు, మల్లె ఈశ్వరరావు,గుర్రం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వాలు పెద్ద ఎత్తున చేపట్టండి

◆ సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించాలి : ఆళ్ళ



గన్నవరం (చైతన్యరథం): పార్టీ సభ్యత్వాలు పెద్దఎత్తున చేపట్టాలని, సభ్యత్వ నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించాలని టీడీపీ నేత సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు వ్యాఖ్యానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్దేశంతో, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆన్‌లైన్‌లో సభ్యత్వాలను సీనియర్ తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు అందజేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవటం ద్వారా కలిగే ఉపయోగాలను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఆళ్ళ గోపాలకృష్ణారావు వివరించారు. టీడీపీ సభ్యత్వం పొందాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ద్వారా పార్టీ సంక్షేమ విభాగం నుండి కార్యకర్తలకు రూ.5 లక్షలు ప్రమాదభీమా వర్తిస్తుందని, కార్యకర్తలు, కుటుంబాలలో విద్యార్థులకు చదువుకు ఆర్థిక సహాయం అందిస్తుందని, వారి కుటుంబ సభ్యుల ఉపాధికి సహకారం అందిస్తుందని పార్టీ ఎంపవర్మెంట్ విభాగం ద్వారా నైపుణ్య శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. కార్యకర్తలు లేదా వారి కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలైతే చికిత్సకు ఆర్థిక సహాయం అందుతుందని సహజమరణం చెందిన వారికి మట్టిఖర్చులకు తక్షణమే రు.10,000 కుటుంబ సభ్యులకు అందజేయటం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొవ్వా వేణుగోపాల్, పి.ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల దశరథరామయ్య, ఎం.పి.సి.ఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పుసులూరి గాంధీ, నెరుసు వెంకటేశ్వరరావు, కసుకుర్తి అర్జునరావు, కసుకుర్తి రామాంజనేయ చౌదరి, అలపాటి రాంబాబు, మొవ్వా వెంకటేశ్వర చౌదరి పాల్గొన్నారు.



తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామిని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య కుటుంబసమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలు పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

